Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 145, పేజీలు - 08

గురువారం, ఆగష్టు 17, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

## అసంతృప్తుల దారులన్ని
# కాంగ్రెస్ వైపేనా.?



**- బీఆర్ఎస్, బీజేపీలే లక్ష్యంగా కాంగ్రెస్ ఆపరేషన్**

- బీజేపి, బీఆర్ఎస్ కు దీటుగా ఆపరేషన్ ఆకర్ష్ కు తెరలేపిన కాంగ్రెస్
- త్వరలో బీఅర్ఎస్ కు రాంరాం చెప్పనున్న నాగర్ కర్నూల్ ఎంపి పి.రాములు
- తెలంగాణ ఎన్నికలు సమీపిస్తుండటంతో జోరు పెంచిన కాంగ్రెస్
- అధికార బీఆర్ఎస్, బీజేపీలోని అసంతృప్తులు, అసమ్మతులకు వల
- వచ్చే ఎన్నికల్లో గెలుపే ముఖ్యంగా వ్యూహరచనలు
- బలహీనంగా ఉన్న నియోజక వర్గాలలో బలమైన నాయకుల కోసం వేట
- కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు బీఅర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల ఆసక్తి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మరికొన్ని నెలల్లో జరగనున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఒకవైపు అభ్యర్థుల ఖరారు కోసం పలువురు నాయకులతో భేటీలు నిర్వహిస్తు ఖాళీగా ఉన్న స్థానాలు, బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో ప్రత్యామ్నాయ నేతల కోసం అన్వేషిస్తోంది. కాంగ్రెస్ కాంగ్రెస్ విసురుతున్న వలకు ఎంత మంది నేతలు చిక్కుతారో మరి కొన్ని రోజుల్లో తేలిపోనుంది.గత పదేళ్ళుగా నేతల అవుట్ గోయింగ్ గాని ఇన్‌కమింగ్ లేక జీవచ్ఛావంలా మిగిలిపోయిన రాష్ట్ర కాంగ్రెస్‌కు ఇప్పుడు రోజు రోజుక నేతల తాకిడి అధికమవుతోంది. అధికార బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న నేతల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉత్సాహం చూపుతుండటం ఆసక్తి రేకెత్తిస్తోంది. వికారాబాద్‌కు చెందిన మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు ఎ చంద్రశేఖర్ బీజేపీకి రాంరాం చెప్పి హస్తం గూటికి చేరేందుక సిద్ధమై చిరకాలం ప్రత్యర్థులుగా ఉన్న నాయకులతో చేయి కలిపి వచ్చే ఎన్నికల్లో చావో రేవో తేల్చేస్తానని ప్రకటించారు ఆయనతోకాంగ్రెస్ నేతలు టచ్‌లోకి వెళ్లిన 24 గంటల్లోనే బీఆర్ఎస్‌కు షాక్ ఇస్తు నాగర్ కర్నూల్ ఎంపీ రాములు అనుచరులతో భేటీ అయ్యారు. అచ్చంపేట నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని కోరుకుంటున్న రాములు బీఆర్ఎస్‌లో ఆ అవకాశం లేకపోవడంతో కాంగ్రెస్‌ను ఆప్షన్‌గా ఎంచుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ సీనియర్ నేత అయిన రాములు కాంగ్రెస్‌తో టచ్‌లోకి వెళ్లారనే ప్రచారం తెలంగాణ పాలిటిక్స్‌లో హీట్ పుట్టిస్తోంది. అధికార పార్టీని వీడి ప్రతిపక్ష పార్టీలోకి వెళ్లడం అందులో ఈ మధ్య జోరు చూపిస్తున్న కాంగ్రెస్‌ను ఎంచుకోవడంపై విస్తృత చర్చ జరుగుతోంది. ఇక ఇదే ఊపులో బీజేపీలో ఉన్న సీనియర్ నేత కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా మళ్లీ సొంతగూటికి వచ్చేస్తారనే వార్తలు కూడా వేడి పుట్టిస్తున్నాయి మారింది. గంతలోనే రాజగోపాల్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లో చేరతారంటు ఆయన సోదరుడు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇంతవరకు అలాంటి సంకేతాలు ఏవీ కనిపించలేదు. కానీ, చంద్రశేఖర్ చేరిక తర్వాత ఈ ప్రచారం మళ్లీ తెరపైకి వచ్చింది. ఇప్పటికే నల్లగొండ జిల్లాకు చెందిన జిట్టా బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఈయన భువనగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని చెబుతున్నారు. ఇక ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన కీలక నేతలు మహేందర్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డి పేర్లు కూడా

6లో ▶

## పీఎం విశ్వకర్మ పథకానికి
# కేబినెట్ ఆమోదం

**- అతి తక్కువ వడ్డీకే రూ. 2 లక్షల రుణం, 15వేల సాయం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చారిత్రక ఎర్రకోట నుంచి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా చేతివృత్తుల వారికి రాయితీపై రుణాలు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం అనంతరం భేటీలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రులు అనురాగ్ ఠాకూర్, అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలిపారు. విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల వారికి రూ. 2 లక్షల వరకు రుణాలు మంజూరు చేయనున్నామని చెప్పారు. గరిష్టంగా 5 శాతం వడ్డీరేటుతో ఈ రుణాలు పొందవచ్చు. ఇందుకోసం రూ. 13 వేల కోట్లను కేంద్రం వెచ్చించనున్నట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.చేతివృత్తుల వారికి రోజుకు రూ. 500 ఉపకార వేతనంతో మెరుగైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ తర్వాత పరికరాల కొనుగోలు కోసం రూ. 15 వేల ఆర్థిక సాయం

6లో ▶

## బీఆర్ఎస్‌లో
# మరో పార్టీ విలీనం

- కేసీఆర్ క్రేజ్ మామూలుగా లేదుగా
- మహారాష్ట్రలోని స్వరాజ్య మహిళ సంఘటన్ పార్టీ విలీనం
- కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన నేతలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జాతీయ పార్టీగా మారినప్పటి నుంచి బీఆర్ఎస్‌ను మిగతా రాష్ట్రాల్లో విస్తరించే దిశగా గులాబీ బాస్ కేసీఆర్ అడుగులు చకచకా వేస్తున్నారు. ఈ క్రమంలోనే పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో బీఆర్ఎస్ విస్తరణపై గట్టిగా దృష్టి పెట్టారు కేసీఆర్. అందుకు తగ్గట్టుగానే బహిరంగ సభలు నిర్వహించటం కీలక నేతలను చేర్చుకోవటంతో మరాఠా ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయత్నంలో కేసీఆర్ దాదాపు సక్సెస్ అయినట్టే కనిపిస్తోంది. ఎందుకంటే.. ఆ రేంజ్‌లో చేరికలుంటున్నాయి మరి. కేవలం చేరికలే కాదండోయ్ పార్టీలు కూడా విలీనం అవుతున్నాయి. ఇప్పటికే మహారాష్ట్రలోని క్రాంతికారీ శేత్కరీ పార్టీని బీఆర్ఎస్‌లో విలీనం చేస్తున్నట్టు ప్రకటించగా ఇప్పుడు మరో పార్టీని కూడా కలిపేశారు.మహారాష్ట్రకు చెందిన స్వరాజ్య మహిళ సంఘటన్ పార్టీ బీఆర్ఎస్‌లో విలీనమైంది. గులాబీ బాస్ కేసీఆర్ సమక్షంలో స్వరాజ్య మహిళ సంఘటన్ అధ్యక్షురాలు వనితా తాయి

6లో ▶

## వర్ష బీభత్సానికి
# 300 మంది మృతి

- హిమాచల్ వర్ష బీభత్సాన్ని వివరించిన సీఎం
- ఇప్పటివరకు వర్షాలతో 300 మందికిపైగా మృత్యువాత
- వరద నష్టం రూ.10వేల కోట్లని తెలిపిన సుఖు

6లో ▶




# కాంట్రాక్టు ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం గుడ్ న్యూస్

**- ఇక వారందరూ పర్మినెంట్ - త్వరలో ఉత్తర్వులు జారీ చేసే అవకాశం**



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో పలు సానుకూల నిర్ణయాలను తీసుకుంటూ వస్తోంది. ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టేలా ప్రభుత్వ ఉద్యోగులకు మరిన్ని ఆర్థిక ప్రయోజనాలను కల్పించేలా ఆ నిర్ణయాలు ఉంటోన్నాయి. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె విషయంలో కీలక నిర్ణయాన్ని తీసుకున్న విషయాన్ని తెలిసిందే. వారి డిమాండ్లను అంగీకరించింది. ఇదివరకు రెగ్యులర్ ఉద్యోగులకు తొమ్మిది శాతం ఫిట్‌మెంట్‌ను ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు తాజాగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపుపైనా జగన్ ప్రభుత్వం మరోసారి సానుకూల నిర్ణయాన్ని తీసుకుంది. వారి వేతనాలను 37 శాతం మేర పెంచింది.కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా

6లో ▶



# చంద్రయాన్-3లో కీలక ఘట్టం

- చివరి కక్ష్యలోకి చేరిన స్పేస్ క్రాఫ్ట్
- నేడు ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోనున్న ల్యాండర్
- ఈ నెల 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండింగ్


న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) చంద్రుడిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన చంద్రయాన్-3 ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం బుధవారం నాడు పూర్తయింది. స్పేస్ క్రాఫ్ట్ కక్ష్య తగ్గింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో స్పేస్ క్రాఫ్ట్ కక్ష్య తగ్గింపు ప్రక్రియలన్నీ ముగిసాయని, చంద్రుడిపై తిరిగేందుకు ఇదే చివరి కక్ష్య అని పేర్కొన్నారు. ప్రస్తుతం

6లో ▶

## ఎమ్మెల్యే టికెట్ దరఖాస్తు
# ధర రూ.50 వేలు

**- టీ కాంగ్రెస్‌తో మామూలుగా ఉండదు**

- టికెట్ ఆశావహుల నుంచి దరఖాస్తులకు కాంగ్రెస్ ఆహ్వానం
- ఈనెల 18 నుంచి 25 వరకు దరఖాస్తులకు ఆహ్వానం
- ఒక్కో దరఖాస్తు ధర 50 వేలుగా నిర్ణయించిన నాయకత్వం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ కీలక ప్రకటన చేసింది. ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్.. పోటీ చేసే అభ్యర్థులకు సరికొత్త ఆఫర్ ప్రకటించింది. అభ్యర్థుల ఎంపిక కోసం ఏఐసీసీ కమిటీలు ఏర్పాటు చేసిన తరువాత మొట్టమొదటిసారి ఎన్నికల కమిటీ, స్క్రీనింగ్ కమిటీలు రెండూ కలిసి కట్టుగా గాంధీభవన్‌లో సమావేశమయ్యాయి. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పీఈసీ సమావేశంలో స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మురళీధరన్, సభ్యులు జిగ్నేష్ మేవాని, బాబా సిద్దిఖీలు పాల్గొన్నారు. ముఖ్య నాయకులంతా పాల్గొన్న ఈ సమావేశంలో స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్‌తో పాటు ఇద్దరి సభ్యులను

6లో ▶

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీపై గుడ్‌న్యూస్


**- మరో వారంలో తొలి విడత పంపిణి**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని మరో వారంలో చేపట్టనున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రగతి భవన్ లో బుధవారం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

6లో ▶



# రైతులతో చంద్రబాబు "రచ్చబండ"



**- జగన్ వల్ల అన్నదాతలు చితికిపోయారని ఆగ్రహం**

తూ.గోదావరి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రచ్చబండ అనే కార్యక్రమం ద్వారా రైతులతో మాట్లాడే కార్యక్రమన్ని ప్రారంభించారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామంలో రైతులతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు రచ్చబండలో పాల్గొన్నారు. జగన్ అసమర్థ పాలన రైతుల పాలిట శాపంగా మారిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనిచేయకుండా చేశారన్నారు. చాగల్నాడు, పుష్కర ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా మార్చేశారని మండిపడ్డారు. మళ్లీ మీరు ఓటు వేస్తే మేము అధికారంలోకి వస్తాం రైతులకు మేలు జరుగుతుందన్నారు. దేశంలో రైతులపై సరాసరి అప్పు 75 వేలు అయితే ఏపీలో మాత్రం 2.40 లక్షల అప్పు ఉందని

6లో ▶

## భీమిలి ఎర్రమట్టి దిబ్బలపై
# ప్రభుత్వానికి డెడ్‌లైన్

- టూరిజం ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణ
- కేంద్ర పర్యావరణ శాఖ దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పిన జనసేనాని
- తెలంగాణ తర్వాత ఉత్తరాంధ్రలో విధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం
- వారసత్వ ప్రదేశాల్లో ఎర్రమట్టి దిబ్బ ఒకటి అని గుర్తు చేసిన జనసేనాని
- ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు ఆస్తుల్లా భావిస్తున్నారని వ్యాఖ్య



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పర్యావరణ విధ్వంసం చేశారని, ఇప్పుడు ఉత్తరాంధ్రలోను చేస్తున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మండిపడ్డారు. బుధవారం భీమిలి నియోజకవర్గంలో ధ్వంసానికి గురైన ఎర్రమట్టి దిబ్బలను పరిశీలించారు. అనంతరం జనసేనాని మాట్లాడుతూ ఉత్తరాంధ్ర దోపిడీ ఆగిపోవాలని ఆకాంక్షించారు. ఆసియా ఖండంలో కేవలం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, శ్రీలంకలో మాత్రమే ఉన్న అరుదైన ప్రదేశం ఈ ఎర్రమట్టి దిబ్బలు అని, దాదాపు 20వేల సంవత్సరాల చరిత్ర కలిగిన అరుదైన ప్రాంతమని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. టూరిజం ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్నారని, తాను ఈ విషయాన్ని కేంద్రపర్యావరణ శాఖ దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. 32 భారత వారసత్వ ప్రదేశాల్లో ఈ ఎర్రమట్టి దిబ్బలు ఒకటిగా ఉందని గుర్తు చేశారు. 1200 ఎకరాల్లో ఉండే ఈ మట్టి దిబ్బలు ఈరోజు కేవలం 292 ఎకరాలు

6లో ▶

ప్రజాప్రశ్న
హైదరాబాద్, గురువారం 17, ఆగష్టు 2023

# ఎమ్మెల్యేకు చిత్తశద్ధి ఉంటే సీఎం తో రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయించాలి

- లేకుంటే మంత్రి హరీష్, ఎమ్మెల్యే పద్మ పర్యటనలు అడ్డుకుంటాం
- హరీష్ రావు కల్లబొల్లి మాటల్ని మెదక్ ప్రజలు నమ్మరు

తెలంగాణా పీసీసీ నేతలు మ్యాడం బాలకృష్ణ,సుప్రభాత రావు,




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రామాయంపేట మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేత ప్రకటన చేయించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేతలు సుప్రభాతారావు మ్యాడమ్ బాలకృష్ణ డిమాండ్ చేశారు.లేకుంటే మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పర్యటన అడ్డుకుంటామని హెచ్చరంచారు. జేఏసీ అధ్వర్యంలో జరుగుతున్న దీక్షా శిబిరాన్ని బుధవారం నాడు కాంగ్రెస్ నేతలు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్ఏర్పాటుపైగతకొన్నిసంవత్సరాలుగాజరుగుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రామాయంపేట పట్టణం ఇప్పుడు కళ తప్పిపోయిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రామయంపేట సర్వతో ముఖాభివృద్ధి కోసం ఒక పని కూడా చేపట్టలేదని ఆరోపించారు. రామాయంపేట డివిజన్ ఏర్పాటు కోసం ఎంతోమంది జైలుకెళ్లి తమ పోరాట పటిమను చాటి చెప్పారని వారు కొనియాడారు. మంత్రి హరీష్ రావు పూర్తిగా పూర్తిగా నీతి తప్పి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.పచ్చి అబద్దాలు చెప్పి మెదక్ ప్రజలను మోసగించాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటు పడిపోయిందని వారు ఆందోళన చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, హఫీజ్ మొల్సబ్, %ాజ% సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, %ూ% సెల్ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీలు గొండ స్వామి, ప్రసాద్ గౌడ్ రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ కుమార్ సాగర్, చింతల స్వామి, అల్లాడి వెంకటేష్, రామాయంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డాకి నాగేందర్, మెదక్ పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, రామాయంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రత్నం,రమేష్ తదితరలు పాల్గొన్నారు.

# ప్రాణం విలువ వేల కట్టలేనిది...

ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి..!!

మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )ప్రాణం విలువ వేల కట్టలేనిదని, వాహనాలు నడిపే సమయాల్లో ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే ప్రమాదాల నివారించవచ్చని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మెదక్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళలో భాగంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 200 మంది యువకులకు డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ వల్ల బహుళపయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఉమర్, నాయకులు జుబేర్ తదితరులు ఉన్నారు.

## ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా దండు శివ కుమార్

అభినందించిన పీసీసీ నేతలు మ్యాడం బాలకృష్ణ సుప్రభాత రావు,



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రామాయంపేట రాష్ట్ర ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా దండు శివ కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. శివకుమార్ సీనియర్ కాంగ్రెస్ నేతగా సుపరిచితుడు. శివకుమార్ నియామకం పట్ల పీసీసీ నేతలు సుప్రభాత రావు, మ్యాడమ్ బాలకృష్ణ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, హఫీజ్ మొల్సబ్, %ాజ% సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, %ూ% సెల్ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీలు గొండ స్వామి, ప్రసాద్ గౌడ్ రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, కుమార్ సాగర్, చింతల స్వామి, అల్లాడి వెంకటేష్, రామాయంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డాకి నాగేందర్, మెదక్ పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, గౌతమ్ నాయక్, చింటూ, సంపత్, రాజశేఖర్, జాకీర్, ప్రభాకర్, జయంత్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ విప్ అరెకాపుడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీ శ్రీ విగ్నేశ్వర శెట్టిబలిజ సంక్షేమ సంఘం సభ్యులు పలు సమస్యలు,చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ విగ్నేశ్వర శెట్టిబలిజ సంక్షేమ సంఘంకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని,మీ అందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ మీ సమస్యల పై స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో రోడ్లు,మంచి నీటి వసతి,వీధి దీపాల వంటి మౌలిక వసతులు కలిపిస్తానని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి సంఘం అభివృద్ధికి పాటు పడాలని ఒక ఆదర్శవంతమైన సంఘంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలిపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ చౌదరి,శ్రీ విగ్నేశ్వర శెట్టిబలిజ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ వెంకటేశ్వర రావు,వైస్ ప్రెసిడెంట్ ధనుంజయ్,జనరల్ సెక్రటరీ పెద్దిరాజు,ట్రెజరర్ యేసు బాబు,జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రావు,ఎక్జిక్యూటివ్ మెంబెర్స్ గోపాల్ కృష్ణ, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పులకేశి పాలన సాగుతుంది

- పేదరికంలేని సమాజ నిర్మాణమే.తెలుగుదేశం పార్టీ లక్ష్యం
- ప్రతి పేదవాడు కోటీశ్వరుడు కావాలనదే తెదేపా లక్ష్యం
- ఏపీకి మంచి రోజులు రాబోతున్నాయి
- నేడు రాష్ట్రంలో దళారి వ్యవస్థ నడుస్తోంది
- రావిపాడులో దిగ్విజయంగా సాగిన మహాశక్తి కార్యక్రమం
- ప్రభుత్వం అరాచకాలు, అవినీతిపై విరుచుకుపడ్డ
- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



ఓజిలి ( ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో పులకేసిపాలన సాగుతుందని జగన్ రెడ్డి పాపాలు పండేయని, ఆంధ్రప్రదేశ్ కు మంచి రోజులు రానున్నాయని వైసిపి గుండా రాజ్యం ఇంకా ఎన్నాళ్లు సాగదని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.జగన్ మోహన్ రెడ్డి అరాచకాలకు చరమగీతం పాడే సమయం దగ్గర అయిందన్నారు. ప్రజల బాగోగులు వదిలేసి అవినీతి అక్రమలపై దృష్టి పెట్టిందని వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు.వైసిపికి ఇవే చివరి ఎన్నికలు అని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. ఓజిలి మండలంలోని రావిపాడుగ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు విజయ విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం దిగ్విజయంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆయనకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించే పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో దళారీ వ్యవస్థ నడుస్తోందని, సామాన్యులు బతికే పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పించలేకపోయిందని విమర్శించారు. నిత్యావసర సరుకుల నుంచి ప్రతి వస్తువుకు ముక్కుపిండి అధిక ధరలను ఈ ప్రభుత్వం వసూలు చేస్తోందని ఆయన విమర్శించారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మహిళల గురించి ప్రత్యేకంగా ఆలోచించి ఈ మహాశక్తి రథం కార్యక్రమం ద్వారా మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేశారన్నారు. దీపం పథకం పేరుతో ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఆడ బిడ్డ నిధి కింద నెలకు రూ.1500, తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ ఏడాదికి రూ.15 వేలు ఇచ్చే విధంగా రూప కల్పన చేశారని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకుంటే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, పాడి వెంకటసుబ్బయ్య,మాజీ సర్పంచ్ పొన్నగంటి సుబ్బరాయులు, పురుషోత్తం రాజు, కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, కిరణ్ నాయుడు, భాస్కర్ గౌడ్, నరేష్,నట్టి వినోద్ కుమార్, రాజేష్, కిషోర్ రాజు, తాళ్లూరు బాబు నాయుడు, ఉపాధ్యక్షురాలు రుద్రరాజు ప్రసన్న, మల్లికార్జునరావు, పరంధామ్ రాజు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరికలు

- కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ,కాంగ్రెస్,కార్యకర్తలు



శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నరని కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. బుధవారం కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ సాగర్ ఆధ్వర్యంలో బీజేపీ,కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు నాయకులు, మహిళా,కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. కార్పొరేటర్ మాట్లాడుతూ,సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లి,దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శవంతంగా తీర్చిదిద్దటం తెలంగాణ రాష్ట్ర ప్రజలు అదృష్టమన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే అహర్నిశలు శ్రమించి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్క అవసరానికి నేనున్న అనే నమ్మకం కలిగేలా అభివృద్ధి పనులను చేయిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలలో ఉన్న నమ్మకం ఎప్పటికి పోదు అని,ఆ నమ్మకం నిలబడే విధంగా అభివృద్ధి తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ గారు ఎంతో శ్రమిస్తున్నారని కార్పొరేటర్ హమీద్ పటేల్ గారు అన్నారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోడల నరసింహ సాగర్,రామకృష్ణ, స్వామి సాగర్,చందర్, మంజుల,పద్మ,నస్రీన్ బేగం, కవిత,సరస్వతి,స్పందన, అస్మాన్ బేగం,రజిత,లింగమ్మ, సంగీత,వెంకటేష్,స్టాలిన్, యాదగిరి,తదితరులు ఉన్నారు.

# హరిప్రియ దంత వైద్యాశాలఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) గూడూరు పట్టణం లోని గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో, గూడూరు డీఎస్ పి సూర్య నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో,హరిప్రియ దంత వైద్యాశాల వారు ఉచిత దంత వైద్య శిబిరంఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ,పోలీస్ లకు వారి కుటుంబ సభ్యులకు, హరిప్రియ దంత వైద్య శాల వాళ్ళు ఉచిత దంత వైద్యం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆరోగ్య భద్రత కింద ప్రతి పోలీస్ దాదాపు 30000రూపాయలు చెల్లించడం జరుగుతుంది అని, ఈ హరిప్రియ దంత వైద్య శాల వారికి ఇలా వైద్య శిబిరం పెట్టుకొనేందుకు అనుమతి ఉందన్నారు.అలాగే హాస్పిటల్ కి వెళ్లినా కూడా వైద్యం చేసేందుకు మా పోలీస్ వారు తమ జీతం నుండి చెల్లించడం జరుగుతుంది అన్నారు. కాబట్టి పోలీసులు, తమ కుటుంబ సభ్యులు కూడా హాస్పిటల్ కి వెళ్లి వైద్యపరీక్షలు చేయించుకొని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని తెలియజేసారు.అనంతరం హరిప్రియ దంతవైద్య శాల వాళ్ళు పోలీస్ లకు, మెడికల్ కిట్టు, ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో గూడూరు రూరల్ సీఐ దసరధ రామారావు, టూటౌన్ సీఐ వెంకటేశ్వర రావు పోలీస్ సిబ్బంది, హరిప్రియ వైద్య శాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారనగర్ శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం మండల అన్నదాన కమిటీ శేరిలింగంపల్లి మండల్ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా నిర్వహించినటువంటి అన్నదాన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై తుల్జా భవాని



అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విచ్చేసిన భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల్ ఆర్యవైశ్య సంఘం మండల అన్నదాన కమిటీ సభ్యులు, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, రవి యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, రవి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్పేయి కి నివాళులు అర్పించిన శ్యాంసుందర్



సనత్నగర్ (ప్రశ్న న్యూస్)భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి పుణ్య తిథి సందర్భంగా నివాళులు అర్పించిన మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్. వారితో పాటు బిజెపి ముఖ్యనాయకులు ఉన్నారు.

## సిపిఐ ప్రచార బస్సు యాత్ర ని జయప్రదనీ చేయండి

**తాడేపల్లిగూడెం** సిపిఐ కార్యాలయం కపర్ది భవనం లో సిపిఐ ప్రచార జాతా కరపత్రాలను ఆవిష్కరించారు. సిపిఐ టౌన్ కార్యదర్శి మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదం తో ఈ నెల17 నుండి విశాఖపట్నం లో బస్సు యాత్ర బయలుదేరుతుందని 36 మంది ప్రాణ త్యాగం చేసిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నుండి మొదలు అయ్యి 26 జిల్లాలో ప్రజలను చైతన్య వంతం చేయాలనీ యి నెల 22 వ తారీఖున తణుకు లో బహిరంగ సబ జరుగుతుందని యి సభకి పార్టీ కార్య కర్తలు , సానుభూతి పరులు అభిమానులు విజయవంతం చేయాలనీ అన్నారు యి రాష్ట్రానికి ప్రత్యేక హోదా , అమరావతి రైతుల కు న్యాయం చేయడం లోను , పెండింగ్ లో వున్నా ప్రాజెక్ట్ లను పూర్తి చేయడం లోను ,ముఖ్యం గా డీజిల్ ,పెట్రోల్ ,గ్యాస్ , నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించడం లోను ప్రతి సంవత్సరం జనవరి లో జాబ్ క్యాలెండరు విడుదల చేయడం లోను యింకా అనేక సమస్య లపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయి అని అన్నారు . సెప్టెంబర్ 8 తారీఖున తిరుపతి లో బారి బహిరంగ సభతో యి యాత్ర ముగుస్తుందని అన్నారు. అలాగే ఈ జిల్లా లో 17,18 జీపు జాతా జయప్రదం చేయాలనీ అన్నారు .యి కార్యక్రమంలో లో అల్లం .రాము ,దాస్యం రాము. అల్లం . నరేంద్ర , రావూరి బాబీ , బొమ్మిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అలిపిరి రోడ్డులో ప్రతి వ్యక్తికి కర్ర

**తిరుమల :** తిరుమల ఘాట్ రోడ్డు, నడక మార్గాల్లో వన్యమృగాల సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. వన్యమృగాల దాడిలో చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. దీంతో అప్రమత్తమైన టీటీడీ, భవిష్యత్తులో కాలినడకన, ఘాట్ రోడ్డులో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముఖ్య అటవీ శాఖ అధికారులతో సమావేశం అయ్యింది. అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గంలో చిన్న పిల్లల తల్లిదండ్రులను ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకే అనుమతించేలా చర్యలు చేపట్టింది. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత చిన్నపిల్లలను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. రాత్రి పది గంటల వరకూ పెద్దలకు నడక మార్గంలో అనుమతి ఉంటుందని పేర్కొంది. నడక మార్గంలో వెళ్ళే ప్రతి భక్తుడికి ప్రయోగాత్మకంగా ఊతకర్రలు ఇచ్చింది. దీని ముఖ్య ఉద్దేశం తిరుమలకు భక్తులు నడక మార్గంలో వెళ్లే భక్తులకు అకస్మాత్తుగా జంతువులు కనిపిస్తే వాటి నుంచి రక్షణ పొందేందుకు ఈ ఊత కర్ర ఇస్తున్నారు. ప్రతి భక్తుని చేతిలో కర్రను ఇచ్చి జాగ్రత్తలు చెప్తున్నారు. అలిపిరి నుండి ఘాట్ రోడ్డులో వెళ్ళే ద్విచక్ర వాహనదారులకు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఆరు వరకే అనుమతిస్తామని స్పష్టం చేసింది. భక్తుల భద్రత దృష్ట్యా ఎంత మందినైనా అటవీ శాఖా సిబ్బందిని నియమించింది. భక్తులను గుంపులుగా నడక మార్గంలో పంపేందుకు నిర్ణయం తీసుకుంది.తగ్గిన భక్తుల రద్దీనిత్యం భక్తుల రద్దీతో కిటకిటలాడే అలిపిరి నడకమార్గం నిర్మానుష్యంగా కనిపించింది. తిరుమలలో వన్యప్రాణుల సంచారంతో అలిపిరి నడక మార్గం ఖాళీగా మారింది. నడక మార్గంలో చిరుతపులి (వన్య ప్రాణుల) సంచారంతో తిరుమల తిరుపతి దేవస్థానం (ఋఅ) అధికారులు అత్యవసరంగా సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చిరుత లాంటి వన్య ప్రాణుల సంచారం అదుపులోకి వచ్చేంత వరకూ ప్రతి భక్తుడికి చేతికర్ర అందించేందుకు హైలెవెల్ కమిటీ నిర్ణయం తీసుకుంది. అలిపిరి నడకమార్గంలో ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 వరకే తల్లిదండ్రులతో పిల్లలకు అనుమతిని ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. 12 ఏళ్ల లోపు పిల్లలను మధ్యాహ్నం 2 తరువాత అనుమతించడం లేదని చెప్పారు. అయితే తిరుమలలో చిరుత సంచారంతో భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. అలిపిరి నడకమార్గం, శ్రీవారి మెట్ల మార్గంలో నిర్మానుష్యంగా మారింది. నిత్యం గోవింద నామ స్మరణతో కిటకిటలాడే అలిపిరి నడకమార్గం, మెట్ల మార్గాల్లో భక్తుల తాకిడి చాలా తగ్గింది. వన్య ప్రాణుల సంచారం ఉన్నందున నడక మార్గంలో వెళ్లే భక్తులకు ఊతకర్ర ఇవ్వాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఒకేసారి దాదాపు 100 మంది భక్తులకు గుంపులుగా నడకమార్గంలో పంపిస్తున్నారు. అదే విధంగా భక్తుల భద్రతకు నైపుణ్యం ఉన్న ఫారెస్ట్ సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోనుంది.. నడక మార్గంలోని దుకాణదారుకు వ్యర్థాలను బయటకు వేయకుండా ఉంచితే చర్యలు తీసుకోవడంతో పాటుగా, అలిపిరి, గాలిగోపురం, 7వ మైలురాయి దగ్గర హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయనుందిఇప్పటికే అలిపిరి నడకమార్గంలో చిరుత సంచరిస్తుండగా.. బాలికపై దాడి చేసి చంపేసిన తరువాత బోనులు ఏర్పాటు చేయడంతో ఒక చిరుత చిక్కింది. అంతలోనే తిరుమలలో మరోసారి ఓ చిరుత కలకలం సృష్టించింది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వద్ద చిరుత కనిపించడంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా వేద విశ్వవిద్యాలయంలో రాత్రి చిరుత సంచరించినట్లు గుర్తించారు. వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో చిరుత కనిపించడంతో విద్యార్థులు పరుగులు తీశారు.

## సంపాదకీయం

# కొత్త చట్టాలతో సామాజిక న్యాయం

కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్‌సభలో ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులు భారతీయ సమాజంపై తీవ్ర ప్రభావం చూపగల చట్టాలకు దారి తీసే అవకాశమున్నది. భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి)ని రద్దు చేసే కొత్త బిల్లు మొదటిసారిగా , వేర్పాటు, సాయుధ తిరుగుబాటు, విధ్వంసక కార్యకలాపాలు, వేర్పాటువాదం, భారతదేశ ఐక్యత, సార్వభౌమాధికారం మరియు సమగ్రతను సవాలు చేయడం వంటి నేరాలను నిర్వచించి, ఆస్తులను జప్తు చేయడానికి అనుమతిస్తుంది.అధికారులు, రాజద్రోహం యొక్క నిబంధనలు రద్దు చేయబడుతున్నాయి. ప్రకటన లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ప్రతి ఒక్కరికీ మాట్లాడే హక్కు ఉందని, దాని చట్టాలలో దేశద్రోహానికి చోటు లేదని అన్నారు. కొత్త బిల్లు ఉగ్రవాదానికి నిర్వచనాన్ని అందిస్తుంది. "ఎవరైనా భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేసినా, లేదా అలాంటి యుద్ధం చేయడానికి ప్రయత్నించినా, లేదా అలాంటి యుద్ధానికి సహకరించినా, మరణశిక్ష లేదా జీవిత ఖైదు మరియు జరిమానా కూడా విధించబడుతుంది.దేశంలో జరిగే నేరాలకు సంబంధించిన న్యాయ వ్యవస్థలో మార్పులను ఈ బిల్లులు ఉద్దేశిస్తున్నాయి. వలస కాలం నాటి చట్టాలంటూ ఇండియన్ పీనల్ కోడ్ (భారత శిక్షాస్మృతిఐపిసి) ను, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (భారత సాక్షాల చట్టం) ను, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (నేర శిక్షాస్మృతి) ను రద్దు చేస్తున్నామని అమిత్ షా ప్రకటించారు. వీటికి బదులుగా వరుసగా భారతీయ న్యాయ సంహిత బిల్లు, భారతీయ సాక్ష్య, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత అనే పేర్లతో కొత్త చట్టాలు రానున్నాయి. ఈ బిల్లులకు హిందీ పేర్లు పెట్టడాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ వెంటనే ఖండించారు. ఈ బిల్లులను ప్రస్తుతానికి పార్లమెంటరీ స్థాయీ సంఘానికి పంపించాలని మంత్రి సభను కోరారు. అందుచేత ఇవి పార్లమెంటు శీతాకాల సభల్లోనే ఆమోదం పొందే అవకాశాలున్నాయి. హత్యలు, స్త్రీలపై అత్యాచారాలు వంటి సామాజిక నేరాలకు కఠినమైన శిక్షలు ఈ బిల్లుల్లో ప్రతిపాదించారు.పెళ్ళి చేసుకొంటానని మభ్యపెట్టి మహిళలను లొంగదీసుకొనే నేరానికి పదేళ్ళ శిక్షను, మూకలు విరుచుకుపడి చేసే హత్యకు ఉరి శిక్షను భారతీయ న్యాయ సంహిత బిల్లులో ఉద్దేశించారు. ఈ బిల్లులో మొత్తం 313 సవరణలు చేసినట్టు బోధపడుతున్నది. మహిళలకు నేరగాళ్ళ నుంచి భద్రత కల్పించడానికి ఉద్దేశించిన ఈ బిల్లు భార్యతో లైంగికంగా కలవడాన్ని అత్యాచారం (రేప్) గా పరిగణించరాదని ఈ బిల్లు స్పష్టం చేస్తున్నది. మహిళ అనుమతి లేకుండా భర్త జరిపే బలవంతపు కలయికను వైవాహిక అత్యాచారంగా పరిగణించాలనే డిమాండ్ ముందుకొస్తున్న నేపథ్యంలో ఈ స్పష్టీకరణ వివాదాస్పదం అయ్యే అవకాశాలున్నాయి. ఐపిసిలోని రాజద్రోహ నేరానికి సంబంధించిన సెక్షన్‌ను రద్దు చేయాలని నిర్ణయించడం ఒక మంచి పరిణామమే. దీని రద్దు కోసం చిరకాలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సెక్షన్ మాదిరిగానే ప్రమాదకరంగా వున్న ఇతర సెక్షన్లు, చట్టాలు వున్నాయి. అన్ని చట్టాలను సాకల్యంగా పరిశీలించి న్యాయ సమీక్షకు అందకుండా నిరవధికంగా జైలు పాలు చేసేందుకు అవకాశమున్న ప్రతిఒక్క సెక్షన్‌ను, చట్టాన్ని మానవీయ కోణంతో సవరించవలసిన అవసరం ఎంతైనా వుంది.తీవ్రవాదులను, ఉగ్రవాదులను శిక్షించే పేరిట ప్రభుత్వం తనకు గిట్టని వ్యక్తులను, మేధావులను జైల్లో పెట్టేందుకు వాడుకొంటున్న 'ఉపా ' వంటి శాసనాలను కూడా పునఃపరిశీలించవలసి వుంది. బెయిల్ కూడా నిరాకరిస్తూ నిరవధిక నిర్బంధానికి సందు కలిగిస్తున్న చట్టాలను మార్చవలసి వుంది. కేసుల సకాల దర్యాప్తు, విచారణ, తీర్పు ప్రకటన జరిగేలా మార్పులు తెస్తున్నట్టు కేంద్ర హోం మంత్రి తెలిపిన అంశాన్ని హర్షించవలసిందే.

దర్యాప్తు జరుగుతున్నదంటూ పోలీసులు నిరవధికంగా ఆలస్యం చేయడానికి గల అవకాశాలను తొలగిస్తున్నట్టు మంత్రి చెప్పారు. వారు ప్రాథమిక అభియోగ పత్రాన్ని (ఛార్జిషీట్) దాఖలు చేయడానికి గరిష్ఠంగా 180 రోజులు వ్యవధి ఇవ్వనున్నట్టు వెల్లడించారు. అలాగే నేర పరిశోధనలో భాగంగా సోదాలు, స్వాధీనాలు జరిపేటప్పుడు పోలీసులు తప్పనిసరిగా వాటిని వీడియో తీయాలని, అది లేకుండా ఛార్జిషీట్‌ను అనుమతించడం జరగదని ఈ బిల్లు స్పష్టం చేస్తున్నది. నేరాలకు కఠిన శిక్షలు విధించడం, వాటిని నిర్దాక్షిణ్యంగా అమలు పరచడం ఒక పార్శ్వం కాగా, అసలు అవి జరగడానికి దారి తీస్తున్న పరిస్థితుల మీద దృష్టి పెట్టడం మరొక పార్శ్వం.ఇప్పటికే నిర్భయ చట్టం వంటి తీవ్రమైన శిక్షలను ఉద్దేశించిన శాసనాలు ప్రభుత్వాల అమ్ములపొదిలో వున్నాయి. అంతమాత్రాన ఆ నేరాలు ఆగడం లేదు. ఇది అందరికీ తెలిసిన విషయమే.

మహిళలపై ఎన్నెన్ని అక్రమాలు సంభవిస్తున్నాయో చెప్పడం కష్టం. 2021 నాటి జాతీయ క్రైమ్ రికార్డ్ బ్యూరో సమాచారం ప్రకారం ఆ ఏడాది దేశంలో 31,677 రేప్ కేసులు నమోదయ్యాయి. అంటే సగటున రోజుకు 86 కేసులు. 2020లో 28,046 కేసులు, 2019లో 32,033 కేసులు రిజిస్టర్ అయ్యాయి. మహిళలపై అత్యాచారాలు ఏటేటా పెరుగుతున్నాయే గాని తగ్గడం లేదు. ఈ నేరాలు చేసే వారికి చట్టం గురించి తెలియదా, తెలిసీ దానిని ఖాతరు చేయకుండా చేస్తున్నారా, అదే జరుగుతుంటే అందుకు గల మూల కారణాన్ని శోధించి తగిన పరిష్కారాన్ని కనుక్కోవాలి. స్త్రీని ద్వితీయ శ్రేణి పౌరగా పరిగణించే ధోరణి, పురుషుడికి ఎదురు తిరిగే సాహసం తనంత తానుగా చేయలేని పరిస్థితి పోతే గాని ఆమె తన భద్రతను తానే చూసుకోగల మంచి రోజులు రావు. అటువంటి రోజులు రానంత వరకు శిక్షాస్మృతులను ఎంత కఠినంగా తీర్చిదిద్దినా ఆశించిన ప్రయోజనం వుండదు. అన్ని నేరాల సందర్భంగానూ వాస్తవ స్థితిని తెలుసుకొని శాస్త్రీయమైన దృష్టితో చట్టాలను సవరించే వైఖరి సమాజానికి మేలు చేస్తుంది.

# అత్తివరద దర్శనం ..40ఏళ్లకోసారే ఎందుకంటే?



తమిళనాడులోని కాంచీపురం..! ఆలయాల నగరంగా ప్రసిద్ధి పొందిన పుణ్యప్రదేశం. వెయ్యికి పైగా దేవాలయాలున్న ఆధ్యాత్మిక ప్రాంతం. నిత్యం వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. సాధారణంగానే సందడిగా కనిపించే కంచి...ఇప్పుడు మరింత కళ సంతరించుకుంది. భక్తుల సంఖ్య .. వేలు దాటి లక్షలకు చేరింది. కారణం.. దివ్య మంగళ స్వరూపమైన అత్తివరదరాజ స్వామి విగ్రహం...జలం వీడి జనంలోకి రావటమే..! 40 ఏళ్లకోసారి మాత్రమే కనిపించే ఈ అరుదైన దృశ్యం చూసేందుకు... భక్తులు దేశ నలుమూలల నుంచి కంచికి వరస కట్టారు. జీవితంలో ఒక్కసారైనా స్వామివారి తేజోమయమైన రూపం చూడాలని.. వేయి కళ్లతో నిరీక్షించిన వారంతా ఆలయానికి పోటెత్తారు. సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు స్వామివారిని దర్శించుకుని తరించారు.

భక్తులకు వరాలు ఇవ్వడానికి దేవుడు దిగి వచ్చిన కథలు మనం విన్నాం. కానీ ఈయన చాలా ప్రత్యేకం. 40 ఏళ్ల ఎదురు చూపులకు తెర దించాడు. నీటి నుంచి పైకి వచ్చి మరీ అనుగ్రహిస్తున్నాడు. తమిళుల ఆరాధ్య దైవంగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా కాంచీపురంలో కొలువైన వరదరాజ పెరుమాళ్ కథ ఇది.

**అంచనాలకు మించి పోటెత్తిన భక్తజనం :** వైకుంఠనాథుడైన శ్రీ మహావిష్ణువు చిద్విలాస మూర్తిగా వరాలనొసిగే వరదరాజ పెరుమాళ్ల ఆలయం మరోసారి అరుదైన ప్రదర్శనకు వేదికైంది. 40 సంవత్సరాలకు కేవలం 48 రోజులు మాత్రమే దర్శనమిచ్చే అనంతశయన మూర్తి దివ్య మంగళ విగ్రహం అత్తివరదరాజ స్వామిగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈ తొమ్మిది అడుగుల దివ్య స్వరూపం తిలకించేందుకు రోజూ లక్షలాదిమంది తరలి వస్తున్నారు. జులై 1న ప్రారంభమైన అత్తివరదర్ వేడుకలు ఆగస్టు 17న ముగియనున్నాయి. దేశంలో జరిగే వివిధ ఉత్సవాలకు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. అదే విధంగా ఆలయ కోనేటి గర్భంలో ఉండే స్వామి విగ్రహం 40 ఏళ్ల తర్వాత భక్తులకు దర్శనం ఇవ్వడమనేది అత్తివరదరాజ స్వామి ప్రత్యేకత. స్వామి వారి విగ్రహాన్ని పుష్కరిణి నుంచి బయటకు తీసుకొచ్చి పవళింపు సేవతో ఈ వేడుకలను ప్రారంభించారు. స్వామిని వీక్షించేందుకు దేశదేశాల నుంచి వస్తున్న లక్షలాది భక్తులతో కాంచీపురం భక్తజన క్షేత్రంగా మారింది. నిత్యం దైవస్మరణలో ఉండే ఈ మహా క్షేత్రంలో అనంత పద్మనాభుని దర్శనం ఎంతో పుణ్యమని భక్తుల విశ్వాసం.సినిమా తారలు మొదలుకొని గవర్నర్లు, మంత్రులు, సామాన్య భక్త జనం కాంచీపురానికి పోటెత్తారు. కాంచీపురం చరిత్రలో ఇంతటి పెద్ద జనసందోహం చూసి ఉండరు. ప్రభుత్వ వర్గాలు సైతం ఈ స్థాయిలో భక్తులు వస్తారని ఊహించలేదు. 48 రోజుల వ్యవధి ఉన్న ఉత్సవం కారణంగా సులభంగానే నిర్వహించవచ్చని ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అంచనా వేశాయి. రోజురోజుకీ పెరిగిపోతున్న భక్తుల తాకిడిని చూసి ప్రభుత్వ వర్గాలే ఆశ్చర్యపోతుయాయి. అత్తివరదరాజస్వామిని ఇప్పటి వరకు కోటి మందికి పైగా దర్శించుకున్నారని ప్రభుత్వ అంచనా. 40 సంవత్సరాల తర్వాత కోనేటి నుంచి బయటకు వచ్చిన అత్తివరదరాజస్వామి 31 రోజులు శయన రూపంలోను 17 రోజులు స్థాన మూర్తిగా నిల్చొని దర్శనమిచ్చారు.

**బ్రిటిష్ వారు కూడా ఈయన భక్తులే..** దేశంలోని శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాల్లో కాంచీపురం ఒకటి. అక్కడి వైష్ణవాలయాల్లో ప్రసిద్ధి చెందింది వరదరాజ పెరుమాళ్ ఆలయం. వేఘవతి నది ఒడ్డున కొలువుదీరిన ఈ క్షేత్రానికి సంబంధించి ఎన్నో స్థల పురాణాలు ప్రచారంలో ఉన్నాయి. సాక్షాత్ బ్రహ్మదేవుడే ఈ శ్రీ అత్తి వరదరాజస్వామి విగ్రహాన్ని చెక్కించాడని, అందుకు దేవశిల్పి విశ్వకర్మ సహకరించాడని పురాణాలు చెబుతున్నాయి. అత్తి వరదరాజస్వామిని మహావిష్ణువు అవతారంగా భక్తుల విశ్వసిస్తుంటారు. స్థానికులు వరదరాజ పెరుమాళ్‌గా కొలుస్తుంటారు. ఈ స్వామి వారు...40 ఏళ్లకోసారి మాత్రమే దర్శనమివ్వటం వెనక ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి.దేశంలో మోక్షాన్ని ఇచ్చే నగరాలు ఏడు ఉన్నట్లు పురాణాలు పేర్కొంటాయి. ఆరు మోక్షపురులు ఉత్తర భారత దేశంలోనే ఉన్నాయి. అందులో ఒకే ఒక్క మోక్షపురి దక్షిణ భారతదేశంలో ఉంది. అదే కాంచీపురం. అలాంటి కాంచీపురంలోని ముఖ్యమైన ఆలయాల్లో వరదరాజ్ పెరుమాళ్ల ఆలయం ఒకటి. మూలవిరాట్టు అయిన విష్ణుమూర్తిని వరదరాజ స్వామిగా పిలుస్తారు. స్వామివారి దేవేరి పెరుందేవి. బ్రిటిష్ పాలకులు సైతం వరదరాజస్వామిపై భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. బ్రిటిష్ గవర్నర్ జనరల్ రాబర్ట్ క్లైవ్ ఒకసారి అనారోగ్యం బారిన పడగా.. స్వామి వారిని వేడుకున్నాక సాంత్వన పొందారట. ఫలితంగా ఆయన, ఆయన భార్య వరదరాజ స్వామి భక్తులుగా మారి, స్వామివారికి కానుకలు, ఆభరణాలు సమర్పించారట. రాబర్ట్ క్లైవ్ 'మణికంఠిక' పేరుతో ఓ ఆభరణాన్ని ఇప్పటికీ స్వామి వారికి అలంకరిస్తుంటారు. అసలు ఈ అత్తివరదరాజ స్వామి ఎవరు? ఆయన 40 ఏళ్లకు ఒకసారి దర్శనం ఇవ్వడానికి గల కారణాలు ఏంటి? అని ఆరాతీస్తే పలు ఆసక్తి కరమైన విభిన్న కథనాలు స్థానికులు చెప్తారు. వాటిల్లో పురాణ కథనాలతో పాటు, చారిత్రక ఘట్టాలు ఉన్నాయి.

**తొలుత 60ఏళ్లకోసారే అవకాశం..** పురాణ కథనాల ప్రకారం కృతయుగంలో బ్రహ్మదేవుడు కంచిలో అశ్వమేధ యాగం చేశారట. యాగం నిర్విఘ్నంగా జరిగేలా విష్ణుమూర్తి కాపాడట.



ఆయనే ప్రస్తుతం ఉన్న మూలవిరాట్టు అత్తివరదరాజ స్వామి పెరుమాళ్. విగ్రహం మొత్తం అత్తి కలపతో తయారు చేయడం వల్ల ఈ స్వామి వారికి అత్తివరదుడు అనే పేరు వచ్చింది. బ్రహ్మదేవుని యజ్ఞకుండం నుంచి కూడా మరో విష్ణుమూర్తి ఉద్భవించారట. ఆ విష్ణుమూర్తి దారు విగ్రహమై యజ్ఞం తాలూకూ ఉష్ణ తాపంతో ఉన్నారట. అందుకే అత్తి వరదరాజ స్వామి విగ్రహానికి ఎల్లప్పుడూ పన్నీటి అభిషేకం చేసేవారట.

తనలోని ఉష్ణతాపం చల్లార్చేందుకు ఆలయ కోనేరులో ఉంచాల్సిందిగా స్వామివారు అర్చకులకు కలలో వచ్చి చెప్పారని, అందుకే వరదరాజ స్వామిని కోనేటిలో ఉంచుతారని ఒక కథ ప్రచారంలో ఉంది. మొదటి స్వామి వారిని 60 ఏళ్లకొకసారి దర్శనార్థం ఉంచేవారు. కొన్ని శతాబ్దాల పూర్వమే.. 40 సంవత్సరాలకు కుదించారని చెబుతారు. వరదరాజ స్వామి విగ్రహాన్ని అత్తిచెట్టు కాండం నుంచి తయారు చేయటం వల్ల ఆపేరు స్థిరపడిపోయిందనీ అంటుంటారు. అందుకే ఆ విగ్రహం ఎన్నో ఏళ్లు నీటిలో ఉన్నా చెక్కు చెదరదు.




**పెరుమాళ్‌ను మోస్తున్న గజగిరి..** ఈ ఆలయానికి సంబంధించి మరో స్థల పురాణం కూడా ప్రచారంలో ఉంది. బ్రహ్మదేవుడు ఒక యజ్ఞం ప్రారంభించి, ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు స్వామి వారి విగ్రహాన్ని తయారు చేయించి కంచిలో స్వయంగా ప్రతిష్ఠించారని అంటారు. ఈ స్వామి అగ్ని దేవుని స్వరూపం. బయట ఎక్కువ కాలం ఉండలేరు. స్వామికి నిత్యాభిషేకాలు తప్పనిసరి. 9 అడుగులు ఉండే విగ్రహాన్ని మధ్య యుగంలో దాడులు జరుగుతున్న వేళ వెండి పెట్టెలో అమర్చి దేవాలయానికి దగ్గర్లో ఉండే పుష్కరణిలో దాచిపెట్టాలని నిర్ణయించారు. ఆపై అదే దేవుని శిల్పాన్ని ఆలయంలో ప్రతిష్ఠించారు. ఈ ఆలయంలో మూలవిరాట్టు వరదరాజ పెరుమాళ్ పశ్చిమం వైపు, తాయారు పెరుందేవి తూర్పువైపు నిలబడినట్లు భక్తులకు దర్శనం



ఇస్తున్నారు. ఆలయం ఉన్న కొండ ఏనుగు రూపంలో ఉంటుంది. పెరుమాళ్ మోస్తున్నందున ఈ కొండకు అత్తిగిరి కొండ అనే పేరు కూడా ఉంది. ఈ ఆలయంలో బంగారు, వెండి బల్లులు భక్తులకు దర్శనం ఇస్తున్నాయి. వీటన్నిటికీ మించిన మరో విశిష్టత ఇక్కడ ఉంది. ఆలయ ప్రాంగణంలోని అనంతసరస్సుగా పిలుచుకునే పుష్కరిణిలో మూడు మంటపాలు ఉన్నాయి. ఆరు స్తంభాలు, నాలుగు స్తంభాల మంటపాలతో పాటు శ్రీ కృష్ణుడి దివ్య విగ్రహం ప్రతిష్ఠించిన మంటపాలు ఉన్నాయి. అత్తివరదర్‌గా పిలుస్తున్నవరదరాజ స్వామి విగ్రహాన్ని వెండి పెట్టెలో పెట్టి నాలుగు స్తంభాల మంటపంలో నీటి అడుగు భాగాన భద్రపరిచారు. 40 ఏళ్లకొకసారి పుష్కరణిలోని నీటిని తోడేసి విగ్రహం ఉన్న పెట్టె బయటకు తీసి విగ్రహాన్ని శుభ్రం చేస్తారు. పూజల తర్వాత ఆ విగ్రహాన్ని వసంత మంటపంలో ఉంచుతారు. 48 రోజుల తర్వాత స్వామి వారి విగ్రహం తిరిగి వెండి పెట్టెలో పెట్టి పుష్కరిణిలోని నాలుగు కాళ్ల మంటపంలో ఉంచి నీటితో నింపేస్తారు.

**మత్స్యావతారం ఎత్తి..సోమకుడిని వధించి** స్వామివారి జలావాసంపై రకరకాల కథనాలు ఉన్నాయి. పూర్వం యుద్ధం జరిగే సమయంలో ఆలయాలకు, దేవతా విగ్రహాలకు తగిన రక్షణ ఉండేది కాదు. ఆలయంలోని మూల విరాట్టును రక్షించుకునేందుకు అర్చకులు ఇలా భూమిలో దాచారని.. ఆపద సమయం ముగిసిన తర్వాత ఆ విగ్రహం బయటకు తీసి పూజించేవారని చెబుతారు. అత్తివరదరాజ స్వామిని భూమిలోపల దాచే సమయంలో ఏర్పడ్డ గుంత పుష్కరిణిగా రూపాంతరం





చెందిందని చరిత్ర చెబుతుంది. పురాణాలు మాత్రం యాగగుండం నుంచి అత్తివరదర్ పుట్టినట్లు చెబుతున్నాయి. మత్స్యావతారం ఎత్తి నీటిలో దాగివున్న సోమకుడిని వధించి వేదాలు కాపాడిన విష్ణువు కాంచీపురంలో అత్తివరదరాజ స్వామిగా నీటి కొలనులో విశ్రమిస్తాడని మరో పురాణ ప్రతీతి.

**విష్ణుకంచిలో కొలువైన అత్తివరదరాజ స్వామి** వైష్ణవులకు పరమ పవిత్రమైన 108 దివ్య క్షేత్రాల్లో అత్తివరదరాజ స్వామి ఆలయం ఒకటి . శ్రీరంగం, తిరుమల తరువాత కంచి శ్రీ వరద రాజ పెరుమాళ్ కోవెల అత్యంత పవిత్ర దర్శనీయ క్షేత్రం.ఈ 108 దివ్య తిరుపతుల్లో పదునాలుగు కంచిలోనే ఉండటం విశేషం. అందులో కొన్ని విష్ణు కంచిలో ఉండగా మరి కొన్ని శివకంచిలో ఉంటాయి. విష్ణు కంచిలోని ఈ వరద రాజ పెరుమాళ్ కోవెల...ఎంతో విశేష పౌరాణిక, చారిత్రక నేపథ్యం సంతరించుకుంది.

**రామానుజాచార్యుల నివాసమిదే!** వరదరాజ పెరుమాళ్ ఆలయాన్ని హస్తగిరి ఆలయం లేదా అత్తియురాన్ అంటారు. ఈ ఆలయం ఉన్న ప్రదేశాన్ని విష్ణు కంచి అని పిలుస్తారు. ఇక్కడే రామానుజాచార్యులు నివసించారని చెబుతారు. కృతయుగంలో బ్రహ్మ, త్రేతాయుగంలోగజేంద్రుడు, ద్వాపరయుగంలో బృహస్పతి, కలియుగంలో ఆదిశేషుడు, ఆల్వారులు, శ్రీరామానుజాచార్యులు, ఆదిశంకరులు ... ఈ స్వామిని సేవించారని పురాణాలు పేర్కొంటున్నాయి. మొత్తం 25 ఎకరాల్లో ఉండే ఈ ఆలయాన్ని మొదట కంచిని పాలించిన పల్లవ రాజు రెండో నంది వర్మ క్రీ.శ 8వ శతాబ్దంలో నిర్మించినట్లుగా తెలుస్తోంది. తర్వాత చోళరాజులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారని శాసనాలు తెలియజేస్తున్నాయి. మరెన్నో రాజవంశాలు ఆలయానికి తమ వంతు కర్తవ్యంగా సేవలందించాయి. విజయనగర రాజుల కాలంలోనే ఈ కోవెలలో ఎక్కువ నిర్మాణాలు జరిగి ప్రస్తుత రూపం సంతరించుకుంది. ఎన్నో తెలుగు, తమిళ, కన్నడ శాసనాలు ఇక్కడ కనిపిస్తాయి. మొత్తం మూడు ప్రాకారాలతో 32 ఉపాలయాలతో, 19 విమాన గోపురాలు 300 పై చిలుకు మంటపాలతో శోభాయమానంగా ఉంటుంది. అద్భుతమైన శిల్ప కళ ఈ ఆలయం సొంతం. ముఖ్యంగా అనంత పుష్కరిణి పక్కన ఉండే నూరు స్తంభాల మంటప శిల్ప శోభ వర్ణనాతీతం. ఒకే రాతిపై చెక్కిన గొలుసులు, కూర్మ సింహాసనానికి దిగువన అమర్చిన తిరిగే చక్రాలు, స్తంభాలకు చెక్కిన రామాయణ, మహాభారత సన్నివేశాలు మహాద్భుతంగా ఉంటాయి.

**ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి నీటిలో...** చారిత్రక ఇతివృత్తాన్ని పరిశీలిస్తే 16శతాబ్దంలో ఈ వరద రాజస్వామి ప్రతిమకు గర్భగుడిలోనే పూజలు చేసేవారు. ముస్లిం పాలకులు వరుసపెట్టి కొన్ని ఆలయాల్లోని విగ్రహాలను ధ్వంసం చేయసాగారు. వారి బారి నుంచి కాపాటానికి స్వామివారి అర్చకులు ఆలయ కోనేరు అనంత సరస్పుష్కరిణిలో ఎవరికీ తెలియకుండా భద్రంగా దాచారట. ఆలయ నిర్వాహకులైన ధర్మకర్తలకు సైతం విగ్రహాన్ని ఎక్కడ దాచారో చెప్పలేదట. కొన్నేళ్ల తర్వాత పుష్కరిణిలో విగ్రహం దాచిన అర్చకులు మరణించారు. ముప్పు తొలగిన తర్వాత అప్పటి ఆలయ అర్చకులకు విగ్రహం దొరకలేదు. అందుకని గర్భగుడిలో మరో విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ఆయనే ప్రస్తుత మూలవిరాట్ వరదరాజ స్వామి. స్వామి వారి దేవేరి పేరు పెరుందేవి. అంటే మహాలక్ష్మి అని అర్థం. ఆలయ కోనేరు పేరు అనంత సరస్. ఇది జీవ పుష్కరిణి. ఎప్పుడూ నీటితో కళకళాడుతూ ఉంటుంది. ఆలయ పుష్కరిణిలో నాలుగు కాళ్ల మండపం ఉంటుంది. మండపం కింద భాగంలో బిలం వంటి ప్రదేశంలో అత్తి వరదరాజ స్వామి 40 ఏళ్ల పాటు జలవాసం చేస్తారు. ఒకానొక సందర్భంగా నీరు పూర్తిగా ఇంకిపోయిందట. అప్పుడే కోనేటి గర్భంలో ఉన్న విగ్రహం బయటపడిందట. ఒకే ఆలయంలో ఇద్దరు మూలవిరాట్‌లు ఉండటం ఆగమశాస్త్రం ప్రకారం నిషిద్ధమట. అందుకే 40 ఏళ్లకోసారి కోనేటి నుంచి తీసి 48రోజుల పాటు భక్తుల సందర్శనార్థం బయటకు తీసే సంప్రదాయం మొదలైంది. అత్తి వరదరాజ స్వామిని 1783లో కోనేటి నుంచి వెలికి తీసినట్లు ఆలయంలో ఉన్న తెలుగు శాసనం చెబుతోంది. 40 ఏళ్లకోసారి దర్శనం ఏర్పాటు చేసే సంప్రదాయం 1854 నుంచి కొనసాగుతున్నట్లు అప్పటి వార్తా పత్రికల కథనాల ఆధారంగా తెలుస్తోంది. 1892, 1937, 1979 తర్వాత ఈ ఏడాదిలో మళ్లీ ఈ మహా క్రతువును నిర్వహించారు. 1977-78లో రాజగోపురం నిర్మాణ పనుల వల్ల ఈ క్రతువు రెండేళ్లు ఆలస్యమైంది. ఈ గుడికి సంబంధించి 362 రాత ప్రతులు లభించాయి. ఇందులో కొన్ని కాకతీయులు, తెలుగు చోళులకు చెందినవి కూడా ఉన్నాయి.

**దర్శనంపై కోర్టులో కేసులు......** శయన మూర్తిగా ఉన్న స్వామి యోగమూర్తిగా జ్ఞానం ప్రసాదిస్తారని, నిలువు మూర్తిగా భక్తుల కోర్కెలు తీరుస్తారని భావిస్తారు. అందుకే శయన మూర్తిగా ఉన్న స్వామివారిని రోజుకు లక్షమందికిపైగా దర్శించుకుంటారు. నిలువు మూర్తిగా దర్శనానికి ఉంచిన సమయంలో వారి సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. అత్తి వరదరాజ స్వామి దర్శనానికి సంబంధించి మద్రాసు హైకోర్టులో పలు దావాలు కూడా వేశారు. విదేశీ పాలకుల నుంచి కాపాడేందుకు స్వామి వారిని పుష్కరిణిలో దాచారని, ఇప్పుడు అలాంటి ప్రమాదం ఏమీ లేనందున 365 రోజులు స్వామి వారిని దర్శనానికి ఉంచాలని పిటిషన్ వేశారు. కేవలం 48 రోజులు సరిపోవని మరో 10 రోజులు పెంచాలని ఇంకో పిటిషన్ వేశారు. మతాచాచరాల విషయంలో జోక్యం తగదని, ప్రస్తుత సంప్రదాయాన్నే కొనసాగించాలని మద్రాసు హైకోర్టు అన్ని పిటిషన్లనూ తోసిపుచ్చింది. మళ్లీ స్వామివారిని దర్శించుకోవాలంటే 2059లోనే సాధ్యం.

# ఫేక్ కంటెంట్ పై దృష్టి

**- అసత్య సమాచారాన్ని అడ్డుకునేందుకు యూట్యూబ్ నిర్ణయం**
**- తప్పుడు కంటెంట్‌ను తొలగించేందుకు సిద్ధం- అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టిన యూట్యూబ్**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ వేదిక యూట్యూబ్ అంటే అదొక మహాసముద్రం. అన్ని రకాల వీడియోలు అందులో కోట్లలో అందుబాటులో ఉంటాయి. చిన్న జలుబు నుంచి మొదలుపెడితే బాంబులు తయారు చేయడం వరకు అన్ని వీడియోలు యూట్యూబ్‌లో దొరుకుతాయి. ఇక ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలైతే లెక్కకు మించి ఉంటాయి. అయితే కొంతమంది ఏదైనా అవసరం కోసం యూట్యూబ్ వీడియోలు చూసి వాటినే అనుసరిస్తున్నారు. అయితే కొన్నిసార్లు అసత్య సమాచారాన్ని విని చాలామంది మోసపోతూ ఉంటారు. ఈ క్రమంలోనే చాలా మంది యూట్యూబ్ యూజర్లు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. ఇలాంటి ఫేక్ న్యూస్‌ను అరికట్టాలని యూట్యూబ్‌కు రిపోర్ట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే స్పందించిన యూట్యూబ్ యూజర్లను తప్పుదోవ పట్టించే వీడియోలను తమ ప్లాట్‌ఫామ్ నుంచి తొలగిస్తామని చెప్పింది. ఈ క్రమంలోనే పలు ఆరోగ్య సమస్యలు, చికిత్సలు, ఔషధాలపై యూట్యూబ్‌లో లక్షలు, కోట్ల ఛానెల్‌లలో ప్రసారం అవుతూ ఉంటాయి. ఇందులో కొంతమంది డాక్టర్లు, నిపుణులు చెబుతూ ఉంటే మరికొన్ని యూట్యూబ్ ఛానెల్‌లలో మాత్రం అనామకులు వ్యూస్ కోసం, యూజర్ల కోసం తమకు ఇష్టం వచ్చిన సూచనలు చేస్తున్నారు. అయితే వారు చెప్పింది అమాయకుల్లాగా విన్న కొంతమంది యూజర్లు అవే పద్దతులు పాటించడంతో ఉన్న సమస్యలకు తోడు కొత్త సమస్యలు వచ్చి పడుతున్నాయి. కొన్ని ఘటనల్లో అయితే రోగుల ప్రాణాల మీదికి వచ్చాయి. ఈ క్రమంలోనే అసత్య సమాచారాన్ని తొలగిస్తామని యూట్యూబ్ వెల్లడించింది. మెడికల్ ఆఫీసర్లతోపాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్న వీడియోలను యూట్యూబ్ నుంచి తొలగిస్తామని చెప్పింది. ముఖ్యంగా 'వెల్లుల్లితో క్యాన్సర్ నయం' వంటి వీడియోలను తొలగిస్తామని యూట్యూబ్ స్పష్టం చేసింది.ప్రజలను తప్పుదోవ పట్టించే వీడియోల తొలగింపుపే దీర్ఘకాలిక వ్యూహాలు అమలు చేయడానికి తాము కృషి చేస్తున్నట్లు యూట్యూబ్ వెల్లడించింది. అయితే ఇప్పటికే ఆరోగ్యానికి సంబంధించి నిర్మూలన, చికిత్స, నిరాకరణకు సంబంధించి చాలా విధానాలను అనుసరిస్తున్నామని.. ఈ మూడు విభాగాల్లో తప్పుడు సమాచారంపై స్థానిక డాక్టర్లు, డబ్ల్యూహెచ్ఓ సూచించిన నియమానలు, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వీడియోలను గుర్తించి తొలగిస్తామని వెల్లడించింది. కచ్చితమైన చికిత్స ఉన్నా తప్పుదోవ పట్టించే వీడియోలు ఇక నుంచి యూట్యూబ్‌లో కనిపించవని తెలిపింది. వెల్లుల్లితో క్యాన్సర్ నయం, రేడియేషన్ థెరపీకి బదులు సీ విటమిన్ తీసుకోండి అంటూ చెప్పే వీడియోలను వెంటనే తొలగించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే తప్పుడు కంటెంటును తొలగించే ప్రక్రియ ప్రారంభించామని మరికొన్ని వారాల్లో మరింత విస్తరిస్తామని చెప్పింది. క్యాన్సర్




బారినపడిన వ్యక్తి లేదా వారి కుటుంబం.. దాని లక్షణాలు, తీసుకోవాల్సిన చికిత్స గురించి తెలుసుకునేందుకు ఆన్‌లైన్‌లో పరిశోధిస్తారని అలాంటి వారికి ఉపయోగపడే కంటెంట్‌ను అందించడమే తమ లక్ష్యమని యూట్యూబ్ వెల్లడించింది. అయితే వైద్యశాస్త్రంలో వస్తోన్న పురోగతిపై చర్చలు ఎంతో కీలకమైనందున అలాంవంటి అధ్యయనాలకు సంబంధించి ఆధారాలను వెల్లడించే, ఫలితాలకు సంబంధించిన కంటెంటును మాత్రం తొలగింపు నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపింది.

# కడుపులో కత్తెర

**- ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల నిర్వాకం**

**ఏలూరు** ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగిన ఈ దారుణమైన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.. పూర్తి వివరాల్లోకి వెళ్తే, ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వారం క్రితం కాన్పు కోసం ఓ గర్భిణీ చేరింది. పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఆమెకు సిజేరియన్ చేసి, పండంటి బిడ్డను బయటకు తీశారు. అంత వరకు బాగానే ఉన్నా, ఆపరేషన్ తర్వాత కుట్లు వేసే క్రమంలో కడుపులో ఉన్న కత్తెరను తీయడం మరిచిపోయారు. అయితే, అప్పటి నుంచి బాధితురాలు కడుపునొప్పితో తీవ్రంగా బాధపడుతోంది. దీంతో వైద్యులు ఎక్స్రే తీయించడంతో కడుపులో కత్తెర ఉన్న విషయం వెలుగు చూసింది.. ఈ ఘటనను బయటకు రాకుండా వైద్యులు జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలిసింది .. ఆ ఎక్స్రే ఫొటోను ఓ ఉద్యోగి తన ఫేస్బుక్, ట్విటర్ ఖాతాల్లో పోస్టు చేయడంతో.. ఈ వ్యవహారం మొత్తం బయటకు వచ్చింది.. దీంతో, షాక్ తిన్న ఆస్పత్రి అధికారులు ఆ ఉద్యోగిని పిలిచి మందలించడంతో ఆ పోస్టులను తొలగించాడు. మరోవైపు.. ఆస్పత్రి రికార్డుల్లో బాధితురాలి వివరాలు కూడా మాయం చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై వైద్యులపై బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

# సర్కారి బడులకు ఆర్థిక సహకారం



**శ్రీకాకుళం** పాతపట్నం మండలంలోని పెద్దసిది, రొంపివలస, కొరసవాడ జిల్లా పరిషత్ పాఠశాలలకు, తామర, రౌతు లక్ష్మీపురం మండల పరిషత్ పాఠశాలల అభివృద్ధికి ప్రముఖ సామాజికవేత్త,పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోవిందరావు, ?50,000/- వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఈరోజు అతను తనయుడు డా.సాయి గణేష్, అనుచరుల ద్వారా విరాళం అందించారు. గత పది సంవత్సరాలుగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, పాఠశాలలకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్థిక సహకారం అందించడం జరుగుతూ ఉందని అయన అన్నారు.

# టీఎస్పీఎస్సీ లీకేజీ కేసులో మరో ముగ్గురి అరెస్ట్

**- సెంచరీకి చేరువైన నిందితులు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసులో అరెస్టులు కొనసాగుతున్నాయి. తాజాగా ఈ కేసులో సిట్ అధికారులు మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. దీంతో ఇప్పటి వరకు అరెస్ట్ అయిన వారి సంఖ్య 99 కి చేరింది. ఈ ముగ్గురు కూడా ప్రధాన నిందితుడు ప్రవీణ్ కు సహకరించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి బెయిల్ పిటిషన్ కోర్టు మరోసారి తిరస్కరించింది. ఈ సంవత్సరం మార్చి నెలలో టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ అంశం వెలుగులోకి వచ్చింది. మొదట టీఎస్పీపీఎస్సీ కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లు హ్యాక్ అయినట్లు అధికారులకు సమాచారం అందింది. విచారణ చేపట్టిన అధికారులు టీఎస్పీపీఎస్సీ కార్యాలయంలో దర్యాప్తు చేపట్టగా.. కంప్యూటర్లు హ్యాక్ కాలేదని పోలీసులు తేల్చారు. టీఎస్పీఎస్సీ నిర్వహించే పరీక్ష పేపర్ లీకైనట్లుగా గుర్తించారు. దీంతో ఈ విషయమై సిట్ ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ప్రధాన నిందితుడు ప్రవీణ్ ను పోలీసులు అరెస్ట్ చేయగా కొన్ని ముఖ్యమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రవీణ్ కుమార్ టీఎస్పీఎస్పీలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా పనిచేస్తున్నాడు. అతనికి కొంత కాలం నుంచి టీచర్ గా పని చేస్తున్న రేణుక అనే ఆమెతో పరిచయం ఉంది. ఈ క్రమంలోనే రేణుక వారి స్నేహన్ని అడ్డుపెట్టుకుని అసిస్టెంట్ ఇంజినీర్ కి సంబంధించిన ప్రశ్నాపత్రం కావాలని అడిగింది. రేణుక భర్త డాక్యా నాయక్ తో కలిసి 10 లక్షలకు డీల్ కుదుర్చుకుంది.దీంతో అతడు నెట్ వర్క్ అడ్మినిస్ట్రేటర్ గా ఉన్న రాజ్ శేఖర్ రెడ్డి సాయం కోరాడు. ఇద్దరూ కలిసి ప్రశ్నపత్రాలు ఉన్న కంప్యూటర్ పాస్ వర్డ్ ని కొట్టేశారు. అయితే టీఎస్పీఎస్సీ లో అన్ని కంప్యూటర్లు ఒకే ల్యాన్ కింద కనెక్ట్ అయి ఉండటంతో సర్వర్ లో పాస్ వర్డ్ టైప్ చేసి ప్రశ్న పత్రాలు తీసుకున్నారు. తరువాత వాటిని ఓ పెన్ డ్రైవ్ లో కాపీ చేసుకున్న ప్రవీణ్ రేణుకకి ఇచ్చాడు. ఆమె నుంచి రూ. 10 లక్షలు తీసుకున్నాడు. ఆమె తన సోదరుడు రాజేశ్వర్ నాయక్..అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులతో డీల్ సెట్ చేసేందుకు సహకరించాడు. ఆ తరువాత వారు కానిస్టేబుల్ శ్రీనివాస్ ను సంప్రదించగా అతను డబ్బులు ఇవ్వడానికి నిరాకరించాడు. కానీ తనకు తెలిసిన వారందరికీ ఈ విషయం తెలియజేసి డబ్బులు చెల్లించి పేపర్ తీసుకునేటట్లుగా డీల్ సెట్ చేసుకున్నారు. ఇలా మొత్తం రూ. 13.5 లక్షలు సేకరించారు. ఈ తతంగం మొత్తం ఎవరికీ అనుమానం రాకుండా పూర్తవడంతో ఇదే పంథాలో టౌన్‌ప్లానింగ్, వెటర్నరీ అసిస్టెంట్ పరీక్ష పత్రాలు కూడా ఇంటి దొంగలు లీక్ చేసినట్లు సమాచారం. మార్చి 11 టీఎస్పీఎస్సీ నుంచి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా చేసిన దర్యాప్తులో ఈ విషయాలన్ని గుర్తించామని పోలీసులు వెల్లడించారు. టౌన్ ప్లానింగ్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలకు సంబంధించిన పేపర్లు లీక్ అయ్యాయన్న అనుమానంతో టీఎస్పీఎస్సీ ఫిర్యాదు చేయగా తాము దర్యాప్తు చేశామని, ఈ క్రమంలో మార్చి 5న జరిగిన అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్ష పేపర్లు కూడా లీకయ్యాయని గుర్తించామని చెప్పారు.

ప్రధాన నిందితుడుగా ఉన్న ప్రవీణ్ సెల్ ఫోన్, ల్యాప్ టాప్, పెన్ డ్రైవ్ లు స్వాధీనం చేసుకున్నామని గతంలో జరిగిన పరీక్షల పేపర్లేమైనా లీక్ చేశారా అన్న కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన నిందితులు కొందరు విదేశాల్లో కూడా ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు.

# అందరికీ ఆదర్శం సాన రామకృష్ణారెడ్డి...

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ....**



**కమాన్ పూర్** అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచే వ్యక్తి ప్రముఖ కాంట్రాక్టర్ సాన రామకృష్ణారెడ్డి అని రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారం సత్యనారాయణ అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని ఆదర్శనగర్ లో రామకృష్ణారెడ్డి నివాసంలో 67వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూలపల్లి సర్పంచ్ బొల్లేపల్లి శంకర్ గౌడ్ కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు 8వ కాలనీ ప్రెస్ క్లబ్ సభ్యులు సదాశయ ఫౌండేషన్ సభ్యులు మరియు రామకృష్ణారెడ్డిని పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు సదాశయ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టిక్ అనే భూతాన్ని తరమివేయాలని కోరారు. నేడు కాలుష్యం పెరిగిపోతుందని పేర్కొన్నారు. అవయవ దానానికి మరియు కళ్ళు దానానికి ముందుకు రావాలని కోరారు. అలాగే చేతి సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదా శయ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రవణ్ కుమార్ లింగమూర్తి మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి తోపాటు కిషన్ రెడ్డి నల్లవెల్లి శంకర్ నాచ గోని దశరథం బొజ్జ నరసింహ చారి అలాగే . మరియు అధ్యక్షులు రామకృష్ణరెడ్డి 67వ జన్మ దిన వేడుకలు ఉల్లాసంగా జరుపుకొా సదాశయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, సలహా దారులు నూక రమేష్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బిస్మాచారీ, చంద్రమౌళి, చందు,బత్తిని శంకర్, రాజిరెడ్డి, కవిత,రాజ మహేందర్ రెడ్డి అన్నపూర్ణ, ఎంపీటీసీ, సర్పంచ్, సాయి భక్తులు మల్లయ్య, లక్ష్మి నారాయణ,బాణయ్య కళాకారుల బృందం పాల్గొన్నారు.

# కంటి సమస్యలకు లీకా సర్జికల్ మైక్రోస్కోప్ పరికరంతో అత్యాధునిక చికిత్సలు




హిమాయత్ నగర్ (ప్రశ్న న్యూస్) అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో సమస్యలను పరిష్కారించుకోవచ్చని లైఫ్ ఇన్సురెన్స్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యం. జగన్నాధ్ అన్నారు. కంటి సమస్యల గుర్తింపు, శస్త్ర చికిత్సల కోసం దాదాపు రూ.45 లక్షల విలువ చేసే ఆత్యాధునిక లీకా సర్జికల్ మైక్రోస్కోపు పరికరాన్ని గగన్ మహల్ ప్రాంతంలోని సాధూరాం కంటి ఆస్పత్రి వారికి లైఫ్ ఇన్సురెన్స్ ఆఫ్ ఇండియా వారిచే బహుకరించిన నేపధ్యంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గోన్న యం. జగన్నాద్ లీకా సర్జికల్ మైక్రోస్కోప్ పరికరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఎల్ఐసీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను సాధించిన ప్రగతి, అలాగే ఎల్ఐసీ వారి గోల్డన్ జూబ్లీ పౌండేషన్ ద్వార చేపట్టి దిగ్విజయంగా ముందుకు సాగుతున్న పలు రకాల సేవా కార్యక్రమాలను సవివరంగా తెలిపారు. ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ ఎల్.కే. శ్యాం సుందర్ మాట్లాడుతు దేశ వ్యాప్తంగా గ్రామ గ్రామాన చాప కింద నీరులా విస్తరిస్తున్న ఎల్ఐసీ నేడు ఒక తిరుగు లేని శక్తిగా అవతరించి తన ఉనికిని నిలుపుకుందని తెలిపారు. అనంతరం సాధూరాం కంటి ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ వెంకటాచలం మాట్లాడుతూ నేడు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని ఉపయోగించడంలో చాల మంది కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్లకు అతుక్కుపోతు కంటి సమస్యలను కొని తెచ్చుకుంటున్నారని అన్నారు. "సర్వేంద్రియానం నయనం ప్రధానం" అనే నానుడిలో మన శరీరంలోని ఇంద్రియాలన్నింటిలోకెల్లా కళ్లు చాలా ప్రధానమైనవని తెలిపారు.కంటి చూపు మెరుగ్గా ఉన్నప్పుడే మనం ఈ ప్రపంచాన్ని చూడ గలుగుతామని అన్నారు.ఈ రోజుల్లో చాలా మందికి కంప్యూటర్ స్క్రీన్ లు చూడటమే ప్రపంచం అయిపోయింది. పెరిగిన 'స్క్రీన్ టీమ్' మీ కంటి ఆరోగ్యాన్ని అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేస్తుందని హెచ్చరించారు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, సెల్ ఫోన్‌లను విపరీతంగా ఉపయోగించడం వల్ల కంటి చూపు సమస్యలు వస్తాయని ఈ అలవాటు కళ్లపై భారాన్ని పెంచడంతో అస్పష్టమైన దృష్టికి దారి తీస్తుందని, దీంతో మీ ఏకాగ్రత లోపించడం వల్ల మీరు ఏ పనిపై దృష్టి కేంద్రీకరించలేరని తెలిపారు. ఇక కంటి సమస్యలు శరీరంలో ఇతర అవయవాలపై వత్తిడి పెంచుతుందని దీంతో తీవ్రమైన తలనొప్పి, మెడ, వీపు అలాగే భుజాల నొప్పిని కూడా కలిగిస్తుందని, దీంతో మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి కళ్లను కాపాడుకోవడం ఎంతో ప్రధానమని తెలిపారు. ఇక ఎల్ఐసీ వారి నుండి బహుకరింపబడిన లీకా సర్జికల్ మైక్రోస్కోపు పరికరం పనితీరును క్లుప్తంగా వివరించారు. ఈ పరికరం ద్వార అత్యంత సున్నితమైన శస్త్ర చికితలను సునాయసంగా నిర్వహించ వచ్చని తెలిపారు. ఈ పరికరం పని




తీరును పవర్ ప్రజేంటేషన్ ద్వార వివరంగా తెలియ చెప్పారు. అలాగే ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో కలియ తిరుగుతు కంటి చూపు సమస్యలపై చేస్తున్న చికిత్సలను అక్కడ వినియోగిస్తున్న పరికలసరాల పని తీరును అథితులకు వివరించారు. లీకా సర్జికల్ మైక్రోస్కోప్ పరికరం ఏర్పాటుతో ప్రజలకు మరింత నాణ్యత, సౌకర్యవంతమైన, కంటి చికిత్సలను చేసే అవకాశం సాధూరాం ఆస్పత్రికి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ హైదరాబాద్ డివిజినల్ మేనేజర్.రజత్ బిస్వాస్, లైన్స్ క్లబ్ సౌత్ సెంట్రల్ జోన్ కార్పోరేట్ కమ్యూనికేషన్ రీజనల్ మేనేజర్ జి.మధుసూధన్, సాధూరాం ఆస్పత్రి అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

# మృతునికి కుటుంబానికి చేయూతనిచ్చిన ఎంపీటీసీ



**కమాన్ పూర్** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన పురుషుల అంజి కుటుంబానికి కమాన్ పూర్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి బియ్యం బస్తా తో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీనగర్ కు చెందిన గోడిశెల అంజి వయసు దాదాపుగా 35 సంవత్సరాలు ఇటీవలే ప్రమాదషావత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరిగి చాలా రోజులు నడవడానికి ఇబ్బంది పడుతూ మంచానికి పరిమితం కాగా, ఆ ప్రమాదం కారణంగా అనారోగ్యంతో వారం క్రితం మరణించిన సమాచారం తెలుసుకున్న కమాన్ పూర్ మండల ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు బోనాల వెంకటస్వామి తమ వంతు సాయంగా సుందరం ఫౌండేషన్ సంస్థ తరుపున 25కిలోల బియ్యం మరియు వెయ్యి రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారికి మేమున్నామనే భరోసా కల్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. బీద వారికి ఏ ఆపద వచ్చిన తమ సంస్థ ఎన్నో రకాలుగా ఇప్పటివరకు అన్ని విధాల సాయం చేసిందని ముందు ముందు ఇంకా తమకు సాధ్యమైన మేరకు సాయం చేస్తూనే ఉంటామని బోనాల వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నీలిరాజయ్య, ఇనగంటి ప్రభాకర్ రావు, బోనాల సత్యనారాయణ, చిప్పకుర్తి అరవింద్, చిప్పకుర్తి అరుణ్, గోడిశెల స్వామి, మాజీ వార్డ్ మెంబెర్ గోడిశెల లింగస్వామి, దాసు, గెల్లు లింగయ్య, చెన్నోజు చంద్రశేఖర్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ముక్కంటి మహాక్షేత్రం లో శ్రావణమాసం పూజలు

**'శ్రావణ' మాసం పరమ పవిత్రం..**
**ప్రత్యేకత, విశేషాలు**
**నేడు శ్రీశైలం లో సంపూర్ణముగా**
**నక్షత్రముల ప్రభావము**


శ్రీశైలం (ప్రశ్న న్యూస్ )శ్రావణ మాసం అంటే శుభ మాసం. శ్రావణ మాసాన్ని నభో మాసం అని కూడా అంటారు, నభో అంటే ఆకాశం అని అర్థం. ఈ నెలలో వచ్చే సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలు, శనివారాలు ఎంతో పవిత్రమైనవి.

ఈ నెలలో వచ్చే ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగ చతుర్థి, నాగ పంచమి పుత్రాదా ఏకాదశి దామోదర ద్వాదశి, వరాహ జయన్తి ఇలా అనేక పండుగలు వస్తాయి. శ్రావణ మాసం చంద్రుడి మాసం కూడా, చంద్రుడు మనఃకారకుడు. అంటే సంపూర్ణముగా మనస్సు మీద ప్రభావము చూపే మాసం,ఈ మాసమందు రవి సంచరించు నక్షత్రముల ప్రభావము చంద్రుని మూలకముగా మన మీద ప్రభావం చూపిస్తుంది. చంద్రుని చార నుంచి జరగబోవు దుష్ఫలితాలను నివారించుటకు, మంచి కలిగించుటకు, ధర్మాచరణములను ఆచరించడం నియమమైనది. మనస్సు మీద మంచి ప్రభావము ప్రసరించి పరమార్థము వైపు మనస్సును త్రిప్పుకొని మానసిక శాంతి పొందడానికి, ప్రకృతి వలన కలిగే అస్తవ్యస్త అనారోగా నుండి తప్పించుకొనుటకు, మంచి ఆరోగ్యాన్ని పొందడం కోసం శ్రావణ మాసంలో వచ్చే పండుగలలో నిర్దేశించిన ఆచారాలను పాటించడం ముఖ్యోద్దేశమైనది.సోమవారం ప్రత్యేకత

ఈ మాసం లో వచ్చే సోమవారాలలో శివ భక్తులు ఉపవాసాలుంటారు. దీక్షతో ఉపవాసం ఉండి, శివుడికి అన్ని రకాల అభిషేకాలు నిర్వహిస్తారు. పార్వతి దేవి కి కుంకుమ పూజ చేస్తే ఐదోతనం కలకాలం నిలుస్తుందని భక్తులు ప్రగాఢం గా నమ్ముతారు. ఉత్తర భారతదేశంలో సోమవారాలను ఎక్కువగా పాటిస్తారు. ఉత్తరాదిలో శివాలయాలల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తారు.

### శ్రావణ మంగళవారం..

శ్రీ కృష్ణుడు ద్రౌపదీదేవికి, నారద మునీంద్రుడు సావిత్రిదేవికి ఉపదేశించిన మంగళగౌరి వ్రతము ఈ మాసంలో ఆచరించడం ఎంతో ప్రాసస్త్యమైనవి.. మంగళగౌరి కటాక్షం ఏ స్త్రీల పై ఉంటుందో వారికి వైధవ్య బాధ ఉండదు. సర్వవిధ సౌభాగ్యాలతో వారు వర్ధిల్లుతారు. కొత్తగా పైన వారు తప్పక ఐదు సంవత్సరాలు ఈ వ్రతాన్ని ఆచరించడం. ఆనవాయితీ. అలాగే కొన్ని ప్రాంతాల వారు ఈ వ్రతాన్ని పెళ్లి కాని పిల్లల చేత కూడా చేయిస్తారు. పెళ్లి కి ముందు నాలుగు సంవత్సరాలు చేయించి పెన తర్వాత



మిగిలిన ఒక సంవత్సరం ఈ వ్రతాన్ని నోచుకొంటారు, శ్రావణ పూర్ణిమ నాటి నుండి ఒక సంవత్సరం పాటు ఎవరికీ అండగా ఉండదలచామో వారి ముంజేతికి మనం కట్టబోయే రక్షిక (రాఖీ) దైవం ముందుంచి పూజించి, ఆ పూజా శక్తిని గ్రహించిన రక్షికను అపరాహసమయం లో కట్టడం చేయాలి. అప అంటే పగలు అపరం అంటే మధ్యాహ్నం అంటే 12 దాటాక కాబట్టి అపరాహ్ణం అంటే 12 నుండి 3 గంటల మధ్య. ఈ విధానాన్ని గర్గ్యుడనే మహర్షి చెప్పాడని శాంతి కమలాకరం చెప్తోంది.శ్రావణ మాసం అంటే శ్రీ మహావిష్ణువు కు అత్యంత ప్రీతి కరమైన రోజు కావున ఈ మాసంలో సత్యనారాయణ వ్రతాలు చేయడం కూడా మంచి ఫలితం ఉంటుంది. కాబట్టి ఇది నేటి ఆచారం కాదనీ, ఇది ఎప్పటి నుండో వస్తున్న శాస్త్ర విజ్ఞాన సంప్రదాయమేనని తెలుస్తోంది.

# కాంగ్రెస్ సీనియర్లను చేర్చుకుంటే ప్లస్సా..? మైనస్సా..?

**- కేసీఆర్ మల్లగుల్లాలు..?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. సీఎం కేసీఆర్ ఇతర పార్టీలను బలహీనం చేసేందుకు తన అమ్ముల పొదిలోని అస్త్రాలను ఒక్కొక్కటిగా బయటకు తీస్తున్నారు. విపక్షాలను బలహీనపర్చేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. బీజేపీపై ఆయన ఇప్పటికే బ్రహ్మాస్త్రం ప్రయోగించారు. ఆ దెబ్బకు కమలదళం విలవిల్లాడుతోంది. ఇప్పుడు గులాబీ బాస్ కాంగ్రెస్‌పై ఫోకస్ పెట్టారు. హస్తంపై కొత్త అస్త్రం ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు. ఆ పార్టీ సీనియర్లను దూరం చేయడం ద్వారా పొలిటికల్ గేమ్ ఆడాలనుకుంటున్నారు. ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయని అంటున్నారు. ఉత్తమ్‌కమార్‌రెడ్డి, జగ్గారెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరుతారని దాదాపుగా అన్ని పార్టీల నేతలూ నమ్ముతున్నారు. దానికి ముహూర్తం దగ్గర పడిందని బీఆర్‌ఎస్ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి.

### కాంగ్రెస్‌ను వీడాలనుకుంటున్న ఉత్తమ్

టీపీసీసీ మాజీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉండాలనుకోవడం లేదు. ఎవరో ఊరూ పేరూ లేని వాళ్లు ఉత్తమ్ పార్టీ మారుతున్నారని ప్రచారం ప్రారంభించగానే ఆయన దీని వెనుక తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేత ఉన్నారని హైకమాండ్ చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేస్తూ తెర ముందుకు వస్తున్నారు. ఆయన తీరు చూస్తే బీఆర్‌ఎస్‌లో చేరిపోవడానికి తొందరపడుతున్నారని అర్థమవుతుంది.

### ఉత్తమ్ బాటలో జగ్గారెడ్డి

ఇక ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సన్నిహితుడిగా ముద్ర ఉన్న జగ్గారెడ్డి కూడా ఆయన బాటలో నడిచేందుకు సిద్ధమవుతున్నాడు. రేవంత్ పీసీసీ చీఫ్ అయినప్పటి నుంచి ఆయనకు ఉక్కపోతగానే ఉంది. ఓసారి తాను కాంగ్రెస్ పార్టీ సభ్యుడి కాదని కూడా చెప్పుకున్నారు.

### చేరికే తరువాయి

కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే వ్యూహంలో భాగంగా గులాబీ బాస్ కేసీఆర్ సీనియర్ నాయకులైన ఉత్తమ్, జగ్గారెడ్డితో మంతనాలు జరిపినట్లు తెలిసింది. సరైన సమయం చూసి బీఆర్‌ఎస్‌లో చేర్చుకుంటారని అంటున్నారు. అయితే సీనియర్లను చేర్చుకుని కాంగ్రెస్ ను ఇబ్బంది పెట్టాలని కేసీఆర్ భావిస్తున్నారు కానీ. వారి చేరిక వల్ల తమ పార్టీకి డ్యామేజ్ అవుతుందన్న ఆలోచన చేయడంలేదని బీఆర్‌ఎస్ నేతలు గొణుక్కుంటున్నారు. కాంగ్రెస్ దరిద్రాన్ని తెచ్చుకుని మన నెత్తిపై పెట్టుకోవడం ఎందుకనేది ఎక్కువ మంది వాదన. గత ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో బీఆర్‌ఎస్ క్లీన్ స్వీప్ చేసింది. ఇలాంటి సమయంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని చేర్చుకుని ఆయనకు.. ఆయన భార్యకు టికెట్లు ఇవ్వడం వల్ల తెలంగాణ బీఆర్‌ఎస్ మొత్తం డిస్టర్బ్ అవుతుందని.. ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### జగ్గారెడ్డితో లాభం కన్నా నష్టమే ఎక్కువ

ఇక జగ్గారెడ్డిని చేర్చుకుని బీఆర్‌ఎస్‌కు లాభం కన్నా నష్టమే ఎక్కువ జరుగుతుందన్న వాదన బీఆర్‌ఎస్‌లో వినిపిస్తోంది. కాంగ్రెస్‌ను బలహీనం చేయడానికి అక్కడి నేతల్ని తీసుకుని తమ పార్టీని వర్గ పోరాటంలోకి నెట్టేసుకుంటున్నారన్న అభిప్రాయాన్ని ఎక్కువ మంది వినిపిస్తోంది.రాజకీయాల్లో తాము బలపడటం కన్నా ఒక్కోసారి ప్రత్యర్థిని బలహీనపర్చడం గొప్ప వ్యూహం అవుతుంది. కానీ ప్రత్యర్థిపై ఇలాంటి ప్లాన్ అమలు చేసే ముందుకు తమకు ఎఫెక్ట్ అవుతుందేమో పరిశీలించకపోతే ఆ వ్యూహం తమకే బూమరాంగ్ అవుతుంది. కాంగ్రెస్ సీనియర్ల విషయంలో కేసీఆర్ ప్లాన్ అలాంటిదేనని బీఆర్‌ఎస్ నేతలే అనడం గమనార్హం.

# బిజెపి చూపు ముదిరాజ్‌ల వైపు

**పెద్దపల్లి** రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో ముదిరాజులు చాలా వెనుకబడి ఉన్నారనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వాన్ని శాసించే స్థాయిలో ఉన్న ముదిరాజులకు రాజకీ యాల్లో తగిన గుర్తింపు లభించడం లేదనేది కూడా అంతే నిజం. గడిచిన దశాబ్దంలో ఒక వైపుగా చూస్తే రాజకీయాల్లో పూర్తిగా వెనక బడ్డారనే చెప్పాలి. కానీ గడిచిన ఈ తొమ్మిదేళ్ల పాలన ప్రత్యేక రాష్ట్రంలో ముదిరాజులు ఇప్పుడిప్పుడే చైతన్యవంతులు అవుతున్నారు. ముదిరాజుల ప్రధాన బలహీనత ఐకమత్య లోపం. ప్రస్తుతం ముదిరాజుల్లో పలు సంఘాలు ఏర్పడటంతో పలు రాజకీయ పార్టీలు ముదిరాజుల వైపు దృష్టి సారించాయి. తెలంగాణ ఉద్యమంలో కూడా ముదిరాజ్ ముద్దు బిడ్డ ఈటెల రాజేందర్ మిగతా ముదిరాజులను రాజకీయ రంగం వైపు దృష్టి సారించేలా చేశారనడంలో అతి శయోక్తి కాదేమో. ఉద్యమ వీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య బలిదానం కూడా బలంగా నాటింది. దీంతో ఆయా పార్టీలు వీరికి తగిన స్థానం కల్పించడానికి ప్రధాన కారణ మని రాజకీయ విశ్లేషకుల చర్చ. బిఆర్ఎస్ పార్టీలో ఈటెల రాజేందర్ సీఎం స్థాయి వ్యక్తిగా చలామణిలో ఉన్నా తాను ఎన్నడూ పదవుల గురించి ఆలోచించని వ్యక్తిగా ఇప్పటికి గౌరవం పొందడం ముదిరాజుల నిజాయితీకి ఇంతకంటే ఏమి నిదర్శనం కావాలని చర్చించుకోవడం విశేషం. ఇక ఈటెల ఇచ్చిన చిన్న ఝలక్ తో ఇప్పుడు ముదిరాజులపై రాజకీయ చర్చలు ప్రధానంశంగా మారాయి. టిడిపి నుండి ఏకంగా కాసాని జ్ఞానేశ్వర్ ను రాష్ట్ర అధ్యక్షునిగా నియామ కం చేశారంటే తెలంగాణలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. బీజేపీ పార్టీ ముదిరాజులను గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి లో కూడా సముచిత స్థానం ఇస్తున్నది. ఇక నియోజకవర్గం విషయానికి వస్తే బీజేపీలో ముదిరాజ్ సంఖ్య గతంలో కంటే ఎక్కువనే పెరిగిందని చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో బీసీల ప్రభావం అధికంగా ఉండనుందని ప్రధాన పార్టీలు విశ్లేషణ చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ టికెట్ దాసరి మనోహర్ రెడ్డికి కేటాయించినట్లుగా వస్తున్న వార్తల్లో నిజం ఎంత ఉన్నా, కాంగ్రెస్ పార్టీ నుండి మాత్రం మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావుకు ఖాయమని చెప్పాలి. గడిచిన సంవత్సర కాలంగా బీఎస్పీ నుండి దాసరి ఉషకు నియోజవర్గ బాధ్యతలు అప్పగించిన అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసింది. ఇక బిజెపి పార్టీ విషయానికి వస్తే గ్రూపు రాజకీయాలతో సతమతమవుతున్నది. ఒక్కసారి తెలంగాణ ఉద్యమం పొత్తులో భాగంగా ఎమ్మెల్యేగా గెలిచిన గుజ్జుల రామకృష్ణారెడ్డి మళ్ళీ జరిగిన ఎన్నికల్లో డిపాజిట్ దక్కని స్థాయికి చేరుకున్నారు. అప్పటి నుండి గుజ్జులపై పలు ప్రచారాలు, ఆరోపణలు వస్తున్నా, ఆయన పార్టీకి విధేయుడు గానే ఉన్నారు. మళ్లీ టికెట్ తనకే దక్కుతుందని ఆశిస్తున్నా, లోపల జరుగుతున్న రాజకీయాలు వేరేగా ఉన్నాయి. అప్పుడు ఏక చత్రాధిపత్యంగా ఉన్న గుజ్జుల రామకృష్ణారెడ్డి బలం ఇప్పుడు కష్టంగానే ఉందంటూ ఆ పార్టీ వారే చర్చించుకో వడం గమనార్హం. బిజెపిలో ఇప్పటికే రాజకీయాల న్ని చకచకా మారుతున్నాయి. జిల్లా అధ్యక్ష పదవి మొదలుకొని, పార్టీలో చేరికల వరకు అంతా అధిష్టానం కనుసన్నల లోనే నడుస్తున్నది. బిజెపి పార్టీలో దుగ్యాల ప్రదీప్ కుమార్, గొట్టెముక్కల సురేష్ రెడ్డి, కందుల సదానందంలు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నట్టుగా ప్రచారం జరుగుతున్నది. బీసీ వర్గం బలంగా ఉండటంతో పాటు ముదిరాజులకు టికెట్ ఇస్తే చుట్టు ఉన్న మంథని రామగుండం నియోజక వర్గంలోని అభ్యర్థులపై కూడా గెలుపు ప్రభావం చూపనున్నదని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఈ కోణంలో ఆలోచిస్తే జిల్లా కేంద్రంలో ఇప్పటి వరకు కూడా ఏ రాజకీయ నాయకునికి కూడా ఎమ్మెల్యే పదవి దక్కలేదు. బీసీ వర్గానికి చెందిన నాయకునిగా, జిల్లా మత్స్య శాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య కూడా బీజేపీ పార్టీ నుండి తన ప్రయత్నా ల్లో ఉన్నట్టు జోరుగా ప్రచారం సాగుతున్నది. ఇప్పటికే టిఆర్ఎస్ పార్టీలో ఆయన కుమారులు కౌన్సిలర్లు గా కొనసాగుతన్నారు. ఏది ఏమైనా రాష్ట్రంలో ఎన్నికల వేడి రాజుకుంటుందో, నియో జక వర్గంలో కూడా అంతే స్థాయిలో రాజకీ యాలు రోజురోజుకు మారుతున్నాయి. అధిష్టానం చూపు ఎవరిపై ఉందో వేచి చూడాల్సిన సమయం ఓటర్ల పై ఉంది.

# పోలీసుల అదుపులో అంతర్ జిల్లా సైబర్ ఛీటర్లు

**కడప** కడప జిల్లా పోలీసులు అంతర్ జిల్లా సైబర్ మోసగాళ్లు అరెస్ట్ చేసారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్ కేసు వివరాలు వెల్లడించారు. బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బు కొట్టేస్తున్న ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన ఐదుగురు సైబర్ మోసగాళ్లను అరెస్టు చేసాం. నిందితుల నుంచి నకిలీ వేలిముద్రలు తయారుచేసే సామాగ్రి స్వాధీనం చేసుకున్నాం. ఆధార్ ఎనేబుల్డ్ సిస్టం ద్వారా వినియోగదారుల ఖాతాల నుంచి డబ్బు స్వాహా చేస్తున్నారు. వినియోగదారుల నకిలీ వేలి ముద్రల సేకరణ ద్వారా లక్షల రూపాయలు కొట్టేసారని అయన అన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖతో పాటు ఇతర వెబ్సైట్ ద్వారా డాక్యుమెంట్లను సేకరించి వాటిలోని వేలిముద్రలను నకిలీవిగా ముఠా తయారు చేస్తుంది. బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బు మాయమవుతుండటం పై వినియోగదారుల పిర్యాదులు పై దర్యాప్తు చేసాం. ఎన్సీఆర్పీ పోర్టల్ ద్వారా బ్యాంక్ ఖాతాల నుంచి ముద్దాయిలు డబ్బు కొట్టేసారు. ముద్దాయిలపై ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్లు, 412 ఎన్సీఆర్పి పిటిషన్లు నమోదు అయ్యాయి. ముద్దాయిల 12 అకౌంట్లను సీజ్ చేసి ఈడీకి పంపనున్నాం. ముద్దాయిలు వినియోగించిన సమాచార వెబ్సైట్ల మూసివేతకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగించినచో కట్టిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు.

# సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబాను పరామర్శించిన రాష్ట్ర మంత్రి జోగి రమేష్

**విజయవాడ** కొండపల్లి షాబుఖారీ నిత్య అన్నదాన లంగర్ ఖానా నిర్వాహకులు సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా తండ్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ జిలాని ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ బుధవారం నాడు జిలాని కుమారులు అల్తాఫ్ రజా మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిలానితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జిలాని కుమారులు న్యాయవాది ముక్తార్, ఫారుక్ లను ఆప్యాయంగా పలకరించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు....

# దళిత బందు కోసం మహిళల రాస్తారోకో

**బాసర** నిర్మల్ జిల్లా బాసరలోని నిజామాబాద్ - బైంసా ప్రధాన రహదారిపై రైల్వే స్టేషన్ వద్ద కిర్గుల్ ( కె ) గ్రామానికి చెందిన మహిళలు నిరసన కు దిగారు. దళిత బంధు గ్రామంలో అందరికీ ఇప్పించాలని కోరుతూ రోడ్డుపై ధర్నా కు దిగారు.దాంతో ప్రధాన రహదారి పై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

# విద్యుత్తు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్తు శాఖలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు జీతాలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ శాఖలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం 37 శాతం వేతనాలు పెంచింది. ఈ మేరకు విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో విద్యుత్ శాఖలోని దాదాపు 27,000 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. దీంతోపాటు ఉద్యోగులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కాంట్రాక్ట్ ఏజెన్సీలను ప్రభుత్వం ఆదేశించింది. సీఎం జగన్ తీసుకున్న నిర్ణయంతో విద్యుత్ శాఖలోని పొరుగు సేవల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో విద్యుత్ శాఖలోని దాదాపు 27,000 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది.

# బీఆర్ఎస్ నేతల భారీ ర్యాలీ

**- పాల్గొన్న మంత్రి సత్యవతి**

**మహబూబాబాద్** ఎడ్యుకేషన్ హబ్ గా మహబూబాబాద్ జిల్లాను చేయడం గర్వంగా ఉందని, కేసీఆర్, కేటీఆర్ ల మేలును ఎన్నటికీ మరువలేవమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు, ఇంజనీరింగ్, హార్టికల్చర్ కాలేజీలు మంజూరు కావడంతో బీ ఆర్ ఎస్ కార్యకర్తలతో నాలుగు వేల మంది విద్యార్థులు, యువతతో కలిసి ద్విచక్ర వాహనం పై భారీ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని ఔఖీ స్టేడియం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో నెహ్రూ సెంటర్ వరకు కొనసాగింది. మంత్రి సత్యవతి రాథోడ్ తో పాటు, ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్, జడ్పీ ఛైర్మెన్, మున్సిపల్ ఛైర్మెన్ లు బైక్ పై ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. నెహ్రూ సెంటర్లో 25 పీట్ల తో ఏర్పాటు చేసిన ఐఅఖీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూల మాల వేశారు.ఈ సందర్భంగా మంత్రీ మాట్లాడుతూమానుకోట జిల్లాను విద్యా కేంద్రంగా, ఎడ్యుకేషన్ హబ్ గా విరాజిల్లుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యాలయలతో పాటు, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, జేఎన్టీయూ అనుబంధంగా ఇంజనీరింగ్ కాలేజ్, ఎంబీఏ కాలేజీఇలా అనేక కాలేజీలు జిల్లాకు రావడం సంతోషంగా ఉందని, వెనుకబడిన మహబూబాబాద్ జిల్లా ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ఎడ్యుకేషన్ హబ్ గా పేరుగాంచడం సంతోషకరం అన్నారు. మహబూబాబాద్ జిల్లా విద్యా కేంద్రంగా ఏర్పాటును స్వాగతిస్తూ విద్యార్థులు యువతతో కలిసి ఈ భారీ ర్యాలీని నిర్వహిస్తున్నామని, మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలు తెలిసిన నాయకుడు సీఎం అయితే ఎలా ఉంటుందనడానికి జిల్లాలో ఏర్పాటైన ఈ విద్యాలయాలే అందుకు నిదర్శనం అని మంత్రి పేర్కొన్నారు. వందేళ్లలో జరగని అభివృద్ధి, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో 9 ఏనీడ్లలోనే జరిగిందన్నారు. జిల్లా ప్రజలు విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బైకు రేసింగ్‌పై ఆటవీ శాఖ సీరియస్

**వికారాబాద్** వికారాబాద్ జిల్లా అనంతగిరి అడవుల్లో జరిగిన కార్ బైక్ రేసింగ్ విన్యాసాలు కు సంబంధించిన ప్రాంతం కు వెళ్లి వివరాలను సేకరించారు అటవీ శాఖ విజిలెన్స్, ఫారెస్ట్ అధికారులు. ఒక కారు నంబర్ ను గుర్తించిన అధికారులు హైదరాబాద్ నుండి ఇద్దరు ఆర్గనైజర్లు అనంతగిరి 40 మందితో 16 కార్లు, రేసింగ్ బైకులు తీసుకొచ్చి విన్యాసాలు చేసినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున అనంతగిరి అడవుల్లో కారు, బైక్ రేసింగ్ విషయాలను కొన్ని చానల్లో ప్రసారమైన కథనాలతో అప్రమత్తమైన అటవీ శాఖ విజిలెన్స్ అధికారి రాజా రమణారెడ్డి, వికారాబాద్ జిల్లా డీఎఫ్ ఓ జ్ఞానేశ్వర్ లు సిబ్బందితో కలిసి రేసింగ్ నిర్వహించిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతగిరి అడవుల్లోకి వీరిని ఎవరు తీసుకొచ్చారు.... ఇక్కడ వారికి ఎవరు సహకరించారనే విషయాలపై విచారణ చేపట్టారు. రేసింగ్ లో పాల్గొన్న వాహనాల నెంబర్ల ఆధారంగా గుర్తించే పనిలో పడ్డారు.అనంతగిరి పర్యటనకు వచ్చే పర్యాటకులు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడవద్దని మాత్రం అటవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు.హైదరాబాద్ నుంచి రేసింగ్ ప్లాన్ తోనే వచ్చారనే ప్రాథమిక అంచనాకు వచ్చిన అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

# గాంధీ సినిమా చూసిన కలెక్టర్

**ఖమ్మం** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని సినిమా థియేటర్లలో విద్యార్థుల కోసం గాంధీ చిత్రం ప్రదర్శించారు. ఖమ్మం నగరంలోని సాయిరాం థియేటర్లో విద్యార్థులతో కలిసి కలెక్టర్ గౌతమ్ , సి.పి విష్ణు ఏస్ వారియర్ గాంధీ సినిమా ను చూసారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా గాంధీ సినిమా ను ప్రదర్శిస్తున్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా గాంధీ సినిమా చూడాలని కలెక్టర్ కోరారు.

# నాటు తుపాకీ పేలి చిన్నారి మృతి

**కాకినాడ :** కాకినాడ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవం రోజు విషాదం చోటుచేసుకుంది. నాటు తుపాకీ పేలి నాలుగేళ్ల చిన్నారి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ విషాదం తుని మండలం వెలమకొత్తూరు గ్రామంలో మంగళవారం ఉదయం జరిగింది. పందుల్ని కాల్చబోతే బుల్లెట్ పాపకు తగలడంతో తీవ్ర రక్తస్రావమై చనిపోయింది. అల్లారుముద్దుగా పెంచుకున్న పాప మృతితో కుటుంబం విషాదంలో మునిగిపోయింది.కాకినాడ జిల్లా తుని మండలం లోవకొత్తూరులో నాలుగేళ్ల చిన్నారి ధన్యశ్రీ ఇంటి దగ్గర్లో ఆడుకుంటోంది. అదే ప్రాంతంలో నాటు తుపాకులతో కొందరు వ్యక్తులు పందులను వేటాడుతున్నారు. పందులను కాల్చడానికి నాటు తుపాకీ పేల్చగా.. స్నేహితులతో కలిసి ఆడుకుంటోన్న చిన్నారి ధన్యశ్రీకి తూటా తగిలింది. దాంతో చిన్నారి అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. ఇది చూసి షాకైన బాలిక స్నేహితులు ఆమె తల్లిదండ్రులకు విషయం చెప్పారు. వారు పరుగు పరుగున అక్కడికి వచ్చి చూసి ఆవేదన చెందారు. నాటు తుపాకీ బుల్లెట్ తాకడంతో తమ కూతురు చనిపోవడాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు మరణంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

# సెల్ ఫోన్ దుకాణంలో భారీ చోరీ

**వినుకొండ** పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో సెల్ షాపు లో అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. పట్టణంలోని ప్రధాన రహదారి అయిన లాయర్స్ స్ట్రీట్ లో భారీ చోరీకి పాల్పడ్డారు. కింగ్ మొబైల్ షాపులో సుమారు 25 లక్షల రూపాయల విలువైన సెల్ ఫోన్ లు చోరీ జరిగినట్లు షాపు యజమాని తెలిపారు. ప్రధాన రహదారి పైగా సిసి కెమెరాల పర్యవేక్షణ ఉన్నా సరే ఐ డోంట్ కేర్ అంటూ దొంగలు యదేచ్ఛగా షట్టర్ పగలగొట్టి సెల్ షాపులోకి చొరబడి చోరీ కి పాల్పడ్డారు.

# ఈతకు పోయి ఇద్దరు బాలురుమృతి

**శ్రీకాకుళం** శ్రీకాకుళం నగరంలోని నాగవై నదిలో ఈతకు దిగి ఇద్దరూ బాలురు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. శ్రీకాకుళంజిల్లా కేంద్రంలోని రెల్లి వీధిలో జరిగే పుట్టినరోజు వేడుకలకు విశాఖపట్నం నుండి బందువులు వచ్చారు. సరదా కోసం జిల్లా కేంద్రలోని నాగావళి నదిలో స్నానంకు దిగిన ఇద్దరు బాలురులు మృతి తీవ్ర విషాదానికి తావుతీసింది. మృతి చెందిన వారిలో కోన కార్తికేయ కోన గణేష్ గౌతమ్ గా స్థానిక పోలీసులు గుర్తించారు.

# గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడు గణేష్ కు సన్మానం

**కోరుట్ల** కోరుట్ల గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖ సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, సీనియర్ రిపోర్టర్ కటుకం గణేష్ ను జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ తోపాటు కోరుట్ల పద్మశాలి యువత అధ్యక్షులు ఎక్కల్ దేవి నవీన్ శాలువా తో ఘనంగా సన్మానించారు. కోరుట్ల పద్మశాలి సంఘం ఆవరణలో గణేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గణేష్ రిపోర్టర్ గా సేవలు అందించడమే కాకుండా సామాజిక సేవలో ముందుండి ఎన్నో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి యువతలో అపోహలు తొలగించి రక్తదానం చేసేలా ప్రేరేపించి అత్యవసర సమయాలలో ఎంతో మంది ప్రాణాలు కాపాడారని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు గడ్డం మధు గుడ్ల మనోహర్ జిల్లా ధనుంజయ్ గుండేటి రాజశేఖర్ ముల్క ప్రసాద్ ఎక్కల్ దేవి గంగాధర్ ఆడెపు మధు ఆడెపు నరేష్ ఎస్పీ ప్రసాద్ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ ఎంబేరి నాగభూషణం యువత నాయకులు కటకం వినయ్ చింతకింది ప్రేమ్ మనోజ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫింగర్ ప్రింట్స్ ఏఎస్.ఐ గా ఎంపికైన కానిస్టేబుల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల** ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఫింగర్ ప్రింట్స్ ఏఎస్.ఐ గా ఎంపికైన కానిస్టేబుల్ కిరణ్ ను జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ పట్టుదలతో శ్రమించి విజయం సాధించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# కోరుట్ల చాత్తాద శ్రీవైష్ణవ సంఘం అధ్యక్షులుగా చంద్రప్రకాష్

**కోరుట్ల** కోరుట్ల చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ అధ్యక్షునిగా కల్వకోట చంద్రప్రకాష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం పట్టణంలో ఎన్నికల అధికారి కల్వకోట శ్రీనివాస్ సమక్షంలో సంఘ ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగాపట్టణ అధ్యక్షులుగా కల్వకోట చంద్రప్రకాష్, ప్రధాన కార్యదర్శి చింత లక్ష్మీనారాయణ, కోశాధికారి కల్వకోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చింత సురేష్ తిరునగరి రమణ లు,సంయుక్త కార్యదర్శిలుగా తిరుకోవెల నారాయణ, తిరుకోవెల శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులుగా కృష్ణస్వామి సూర్యనారాయణ ప్రసాద్ ప్రసాద్, టీవీ ఆర్ నరేందర్ లనుసంఘ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.


# నేరాలు నివారణకు పటిష్ట చర్యలు

**శ్రీకాకుళం** నేరాలు నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ జిఆర్ రాధిక సూచించారు.బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో టెక్కలి పోలీసు సబ్ డివిజన్ పోలీసు అధికారులు తో జూలై నెల నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు.ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి వేళలో గస్తీ మరింత పటిష్టం చేసి నేర నియంతునకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు ఈ మేరకు ముఖ్య కూడళ్ల, ఆలయాలు, ఏటీఎంలు, ఒంటరిగా ఉన్న గృహాలు వద్ద గస్తీ బలోపేతం చేసి, అపరిచిత వ్యక్తులు, పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ ఫోక్సో వంటి కేసులలో నిర్ణిత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి సఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. - తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఏక్సిడెంట్ జోన్స్ గా గుర్తించి, ప్రమాదాలు జరగకుండా కాషనరీ బోర్డులను, స్టాపర్లను,డ్రమ్ములను, బ్లింకర్లను ఏర్పాటు చేయాలన్నారు. రహదారులపై వాహనాల పార్కింగులు లేకుండా చూసేందుకు,రాత్రి సమయాల్లో డ్రైవర్లకు ఫేస్ వాష్ చేయాలని, రహదారి భద్రతా నియమాలపట్ల అవగాహన కల్పించాలన్నారు.వ్యక్తులఅదృశ్యం కేసులను తీవ్రంగా పరిగణించి, దర్యాప్తు చేపట్టాలన్నారు. దర్యాప్తులోఉన్న గ్రేవ్ కేసుల్లో పెండింగులో ఉన్న అరెస్టులను వెంటనే చేపట్టి, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని, తీసుకున్న ఫిర్యాదులకు రశీదులను ఇవ్వాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్ చేసేటప్పుడు ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి గంజాయి,గుట్కా,మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం, సిఐలు, డిఎస్పీలు దర్యాప్తు చేస్తున్నతీవ్రమైన కేసులలో సాంకేతికతను ఉపయోగించి దర్యాప్తు వేగవంతం చేసి జిల్లా కోర్టుల్లో అభియోగ పత్రాలు దాఖలు చేసే విధంగా అధికారులకు దిశా నిర్దేశం చేసారు.ప్రతీ కేసులో చేపట్టిన దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్.పిలు (క్రైమ్) టి.పి. విఠలేశ్వరరావు,జె.తిప్పే స్వామి, డిఎస్పీ డి. బాలచంద్ర రెడ్డి,టెక్కలి సబ్ డివిజన్ పరిధిలోని ఉన్న సి.ఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి బాత్రూంలో పుట్టిన బిడ్డ

**- పుట్టిన బిడ్డను బాత్రూంలోనే వదిలి వెళ్ళిన తల్లిదండ్రులు**

**- 19 ఏళ్ల బాలికకు ప్రభుత్వ ఆసుపత్రి బాత్రూంలో పుట్టిన బిడ్డ**



ప్రభుత్వ ఆసుపత్రిలో కడుపునొప్పి అని రావడంతో డ్యూటీలో ఉన్న డాక్టర్ ఎమర్జెన్సీ వాడు పక్కన బిల్డింగ్ లో వెళ్లి పరీక్ష చేయించుకొని రండి అని పంపించడంతోడ్యూటీలో ఉన్న డాక్టర్ పరీక్షను నిర్వహించకపోవడం వల్ల బాత్రూంలో పూరిటి నొప్పులతో వెళ్లి బాత్రూము లో ప్రసవించింది. స్థానికులు బాత్రూం కు వెళ్ళినప్పుడు కనిపించిన బిడ్డను వెంటనే ఆస్పటల్ లో ఉన్న సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఆ బిడ్డను తీసి ప్రభుత్వాసుల్లోని వెంటిలేటర్లలలో అబ్జర్వేషన్లో ఉంచడం జరిగింది పుట్టిన బిడ్డను వదిలి వెళ్లిన తల్లిదండ్రుల మీద ప్రభుత్వ ఆసుపత్రి తరపున కేసు నమోదు చేయడం జరిగినది

# అసంతృప్తుల దారులన్నీ కాంగ్రెస్ వైపేనా.?

ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్‌లో చేరతారంటు మహేందర్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డి పేర్లు ఎప్పటి నుంచో ప్రచారంలో ఉన్నను ఇప్పటి వరకు వారిద్దరూ ఖండించకపోవడం అనుమానాలు రేకెత్తిస్తోంది. ఏ క్షణంలోనైనా ఈ ఇద్దరు కాంగ్రెస్ ఖండువా కప్పుకుంటారని హస్తం పార్టీ తెగ ప్రచారం చేయడం గులాబీ దళాన్ని గందర గోళానికి గురిచేస్తోంది. అదేవిధంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కూడా కాంగ్రెస్ నాయకులతో టచ్‌లో ఉన్నారని చెబుతున్నారు. బీజేపీ నేత యెన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి ఈటల ముఖ్య అనుచరుడు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఎన్నికలు దగ్గరపడుతున్నా కాంగ్రెస్‌లో చాలా నియోజకవర్గాల్లో అభ్యర్థుల కొరత ఉందనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఇలాంటి నియోజక వర్గాలలో కొత్తగా పార్టీలోకి వస్తున్నవారితో పోటీ చేయిస్తామని హామీ ఇస్తుండటంతో బీఆర్ఎస్, బీజేపీ అసమ్మతులు, అసంతృప్తులు అడుగులు కాంగ్రెస్ వైపని ఎంచుకుంటున్నారు. మరి కాంగ్రెస్ వ్యూహం ఎంతవరకు ఫలిస్తుందో కాని ఎన్నికల ముందు మాత్రం వలసలను ప్రోత్సహిస్తు ఆపరేషన్ ఆకర్ష్‌ను చురుగ్గా నడిపిస్తోంది.

# వర్ష బీభత్సానికి 300 మంది మృతి

సిమ్లా (ప్రశ్న న్యూస్) జూన్ – జులై నెలల్లో ప్రారంభమైన వర్షాలు హిమాచల్ ప్రదేశ్‌ను ఇంకా వీడటం లేదు. ఎప్పుడూ లేని భారీ వర్షాలు, వరదలు ఆ రాష్ట్రాన్ని కోలుకోనీయకుండా చేస్తున్నాయి. జులైలో సంభవించిన జల ప్రళయం తగ్గకముందే ఇటీవల అక్కడ మరోసారి కుండపోత వర్షాలు, భీకర వరదలు వణికించాయి. కొండ చరియలు విరిగిపడి భవనాలు, ఇళ్లు, దేవాలయాలు నేలమట్టం అయ్యాయి. విద్యుత్ స్థంభాలు నేలకూలాయి. జాతీయ రహదారులు సహా రోడ్లన్నీ కొండ చరియల ధాటికి మూసుకు పోవడంతో రాకపోకలు స్తంభించి జనజీవనం ఎక్కడిక్కడ చిక్కుకుపోయింది. హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన వర్షం, వరదల బీభత్సానికి సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు బుధవారం మీడియా సమావేశం నిర్వహించి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రకృతి విపత్తు హిమాచల్ ప్రదేశ్‌కు తీరని శోకాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు, వరదల కారణంగా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్లు వెల్లడించారు. వరద సంబంధిత ఘటనల్లో ఇప్పటివరకు హిమాచల్ ప్రదేశ్‌లో 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సుఖ్వీందర్ సింగ్ సుఖు వివరించారు. కుండపోత వర్షాల కారణంగా తమ రాష్ట్రానికి రూ.10వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి కోలుకునేందుకు తమకు కనీసం ఏడాది సమయం పడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు బుధవారం తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్‌వ్యాప్తంగా కొండ చరియలు విరిగిపడి అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయని తెలిపారు. గత మూడు రోజుల్లోనే 60 మందికి పైగా మృత్యువాత పడినట్లు చెప్పారు.ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ అతిపెద్ద సవాల్‌ను ఎదుర్కొంటోందని.. వర్షాల కారణంగా ధ్వంసమైన రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలను పునర్నిర్మించేందుకు మరో ఏడాది సమయం పట్టొచ్చని సుఖ్వీందర్ సింగ్ సుఖు పేర్కొన్నారు. అయినప్పటికీ తాము వెనుకడుగు వేయడం లేదని వీలైనంత వేగంగా సదుపాయలను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు సిమ్లాలోని సమ్మర్ హిల్స్‌లో ఇటీవల ఓ ఆలయంపై కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 30 మంది చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగిస్తుండగానే మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో సహాయక సిబ్బంది చేపట్టిన చర్యలకు ఆటంకం కలుగుతోంది. వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాయి. హెలికాప్టర్ల ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. జులై నెలలో హిమాచల్ ప్రదేశ్‌లో కురిసిన భీకర వర్షాల కారణంగా నదులు ఉప్పొంగి ప్రవహించాయి. కొండ చరియలు విరిగిపడి ఇళ్లు కూలిపోయాయి. రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. ఆ విపత్కర పరిస్థితుల నుంచి పూర్తిగా తేరుకోకముందే.. ఇటీవల మళ్లీ మరోసారి భారీ వర్షాలు కురిసి భీకర వరదలు పోటెత్తాయి.

# కాంట్రాక్టు ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం గుడ్ న్యూస్

క్రమబద్ధీకరించనున్నట్లు జగన్ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ వైఎస్ జగన్ నిర్ణయం ఈ మధ్యాహ్నామే నిర్ణయం తీసుకున్నారు. 2014 జూన్ 2వ తేదీకి ముందు నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని వెల్లడించారు. ఈ విషయంలో అయిదేళ్ల నిబంధనను సైతం తొలగిస్తున్నట్లు చెప్పారు. 12వ పే రివిజన్ కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసింది జగన్ ప్రభుత్వం. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను ఈ కమిషన్‌కు ఛైర్మన్‌గా అపాయింట్ చేసింది. ఈ 12వ పీఆర్సీ కమిషన్ తన నివేదికను అందజేయడానికి ప్రభుత్వం గడువు విధించింది. ఏడాదిలోగా వివిధ అంశాలపై అధ్యయనం చేసి సాధారణ పరిపాలన మంత్రిత్వ శాఖకు తన నివేదికను అందజేయాల్సి ఉంటుందని సూచించింది. ఈ క్రమంలో– తాజాగా మరో నిర్ణయాన్ని కూడా ప్రకటించింది జగన్ సర్కార్. సీపీఎస్ ఉద్యోగులకు గుడ్ న్యూస్ తీపి కబురు ఇది. గ్యారంటీ పెన్షన్ స్కీంలో మరిన్ని ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా– రిటైర్మెంట్ నాటి బేసిక్ పేలో 50 శాతం గ్యారంటీ పెన్షన్ ఇవ్వనుంది. అలాగే– ఉద్యోగి వార్షిక చెల్లింపుల్లో లోటు ఉంటే దాన్ని ప్రభుత్వమే భర్తీ చేస్తుంది. జీపీఎస్ ఉద్యోగుల జీవిత భాగస్వామికి 60 శాతం పెన్షన్‌ను అందించాలని నిర్ణయించింది. యాన్యుటీలో లోటు ఉంటే కూడా ప్రభుత్వమే దాన్ని భరిస్తుంది. ఆ లోటును భర్తీ చేస్తూ ఉద్యోగులకు పూర్తి యాన్యుటీ మొత్తాన్ని చెల్లిస్తుంది. ద్రవ్యోల్బణం, అప్పటి ధరల ఆధారంగా బేసిక్ పేను నిర్ధారించేలా కీలక నిర్ణయాన్ని తీసుకుంది.

# చంద్రయాన్-3లో కీలక ఘట్టం

చంద్రయాన్–3 స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడి ఉపరితలానికి 153 కి.మీ. x 163 కి.మీ. దూరంలో తిరుగుతోందని వివరించారు. నేడు ఉదయం ప్రొపల్షన్ మాడ్యుల్ నుంచి ల్యాండర్ మాడ్యుల్ విడిపోయే ప్రాసెస్ చేపడతామని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఇకపై ల్యాండర్ మాడ్యుల్ (ల్యాండర్, రోవర్) సొంతంగా చంద్రుడి చుట్టూ చక్కర్లు కొడుతూ క్రమంగా కిందకు దిగుతుందని పేర్కొన్నారు. అంతా సాఫీగా జరిగితే ఈ నెల 23న ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టనుందని తెలిపారు.

# ఎమ్మెల్యే టికెట్ దరఖాస్తు ధర రూ.50 వేలు

సమావేశానికి హాజరైన నేతలకు పరిచయం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపిక గతంలో ఎలా జరిగింది, ఇప్పుడు ఎలా ఉండాలి? కర్ణాటకలో అభ్యర్థుల ఎంపిక ఎలా జరిగింది? ఏయే అంశాలు పరిగణనలోకి తీసుకోవాలి? అనే తదితర అంశాలపై సీనియర్ల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ప్రదేశ్ ఎన్నికల కమిటీ (పీఈసీ), స్క్రీనింగ్ కమిటీలు నిర్ణయించాయి.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటును తెలంగాణ కాంగ్రెస్ కల్పించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశావాహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఆగస్టు 18 నుంచి 25 వరకు దరఖాస్తులు స్వీకరించనుంది. ఓసీ అభ్యర్థులైతే రూ. 50 వేలు, బీసీలైతే రూ. 25 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ సూచించింది. ఎస్సీ, ఎస్టీలకు దరఖాస్తు రుసుము లేదని స్పష్టం చేసింది. ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంతమంది అయినా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్నవారికే టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేసినట్లు తెలిసింది. ముందుగా దరఖాస్తులను పరిశీలించి టికెట్లను కేటాయిస్తారని తెలుస్తోంది. ఇలా దరఖాస్తులు చేసుకున్నవారు పార్టీకి నిధులు ఇచ్చినట్లే అవుతుంది. తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి దాదాపు ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు పోటీ చేసేందుకు ఆసక్తి చూపే అవకాశం ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో ఇంకా ఎక్కువగానే ఈ సంఖ్య ఉంటుంది. ఈ నేపథ్యంలో పార్టీకి నిధులు కూడా భారీగా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దరఖాస్తులు భారీగా వస్తే ఎంపిక ఎలా ఉంటుందనేదానిపైనా ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది.

# పీఎం విశ్వకర్మ పథకానికికేబినెట్ ఆమోదం

అందించనున్నట్లు చెప్పారు. ఆ తర్వాత వడ్డీ రాయితీతో తొలుత రూ. లక్ష రుణం ఇవ్వనున్నట్లు తెలిపారు. తొలి విడత రుణం సద్వినియోగం చేసుకుంటే అదనంగా మరో రూ. లక్ష రుణం మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. వృత్తి కళాకారులు తయారు చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్ విషయంలో కూడా ప్రభుత్వం నుంచి సహాయం ఉంటుంది. విశ్వకర్మ పథకం ఓబీసీ సామాజికి వర్గానికి చెందిన 30 లక్షల సంప్రదాయ కళాకారులు, చేనేతకారులు, స్వర్ణకారులు, వడ్రంగులు, రజకులు, క్షురకుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని కేంద్రమంత్రి తెలిపారు. ఈ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా చేతివృత్తుల కళాకారుల.. ఉత్పత్తులు, సేవల నాణ్యత, స్థాయిలను మరింత మెరుగుపర్చడంతోపాటు దేశీయ, ప్రపంచ సరఫరా గొలుసుతో వారిని ఏకీకృతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది కేంద్ర ప్రభుత్వం. విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకంతో చేతివృత్తుల వారికి పెద్ద మొత్తంలో ప్రయోజనం చేకూరనుంది.

# రైతులతో చంద్రబాబు “రచ్చబండ”

చంద్రబాబు గుర్తు చేశారు. రైతు భరోసా కేంద్రాలు రైతులపాలిట శాపంగా మారాయన్నారు. వైసీపీ పాలనలో ఒక్క రైతు కూడా ఆనందంగా లేదని స్పష్టం చేశారు.

### ఆరు నెలల్లో జగన్ ప్రభుత్వం పోతుం

6 నెలల్లో జగన్ ప్రభుత్వం పోతుంది చంద్రబాబు జోస్యం చెప్పారు. తాను ఏడిద గ్రామం వచ్చిన వెంటనే వర్షం రావటం శుభసూచికం. కరోనా సమయంలో వ్యవస్థలన్ని మూలనపడ్డాయన్నారు. రైతులు మాత్రం వ్యవసాయం ఆపలేదు. కాటన్ మహానీయుడు ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నిర్మించారు. పోలవరం పూర్తయ్యి ఉంటే సాగునీరు, తాగునీరు పూర్తిస్థాయిలో అందేవి. జగన్ రివర్స్ పాలన సాగిస్తున్నారు. చివరి భూములకు నీళ్ళు వస్తున్నాయా. టీడీపీ పాలనలో రైతులకే అధికారం ఇచ్చానని చంద్రబాబు తెలిపారు. జగన్ పిచ్చి నిర్ణయాలు అభివృద్ధికి ఆటంకం. ధాన్యం కొనుగోలు చేయలేని జగన్ మూడు రాజధానులు కడతాడట అని ఎద్దేవా చేశారు.

### అక్వా రంగాన్ని దెబ్బకట్టిన జగన్

కోనసీమ అందాల సీమ అంటూ ఎన్నో సినిమాలు తీశారని చంద్రబాబు గుర్తు చేశారు. కోనసీమలో కొబ్బరికి జగన్ మద్దతు ధర ఇవ్వటం లేదు. జగన్ ఆక్వాసాగును నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శఇంచారు. ఆక్వా సాగు, రైతులు వెంటిలేషన్‌పై ఉన్నారని టీడీపీ అధికారంలోకి వస్తే రైతులకు పూర్వ వైభవం తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఏపీలో ఎక్కడ చూసినా గంజాయి పంట మాత్రమే ఉందన్నారు. పంటల భీమా కావాలని రైతులు అడుగుతున్నారు కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి మోగించానన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచనని స్పష్టం చేశారు. సోలార్ వ్యవస్థను ప్రోత్సాహిస్తాం. మందుబాబులనూ జగన్ మోసం చేశారని విమర్శించారు.

### చింతాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన చంద్రబాబు

కోనసీమ జిల్లా పర్యటనలో భాగంగా తెదేపా అధినేత చంద్రబాబు రాజమహేంద్రవరం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ కార్యకర్తలు, అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. మార్గంమధ్యలో కడియం మండలం దుళ్లలో కాటన్ దొర విగ్రహానికి పూలమాల వేసి చంద్రబాబు నివాళులర్పించారు. అనంతరం అక్కడి గ్రామదేవత చింతాలమ్మను దర్శించుకొని పూజలు చేశారు.

# భీమిలి ఎర్రమట్టి దిబ్బలపై ప్రభుత్వానికి డెడ్‌లైన్

మాత్రమే మిగిలాయని, తెలిసో, తెలియకో కొంత ప్రాంతం రక్షణ శాఖకు ఇచ్చారని, మిగిలిన ప్రాంతాన్ని కూడా దోచేస్తున్నారని ఆరోపించారు. మిగిలిన 292 ఎకరాల ఎర్రమట్టి దిబ్బల చుట్టూ కనీసం 30 ఎకరాల రక్షణ భూమి ఉండాలని, కానీ కనీసం 100 అడుగుల భూమి కూడా లేదన్నారు. చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వానికి 48 గంటల సమయం ఇస్తున్నానని, రక్షణ చర్యలు తీసుకుంటారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. చుట్టూ రియల్ ఎస్టేట్ వల్ల ఎర్రమట్టి దిబ్బలు కుంగిపోతున్నాయని, వాటికి కనీసం రక్షణ లేదని, మట్టి కనబడితే చాలు వైసీపీ నాయకులు దోచేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్రలో ఇప్పటికే చాలా ప్రాంతాలు దోపిడీకి గురయ్యాయని, మిగిలిన 292 ఎకరాల ఎర్రమట్టి దిబ్బలను అయినా రక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇవి మన వారసత్వ సంపద అన్నారు. వైసీపీ నేతలు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు ఆస్తుల్లా భావిస్తున్నారని ఆరోపించారు.

# బీఆర్ఎస్‌లో మరో పార్టీ విలీనం

గుట్టే, సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణలోని మహిళా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశాన్ని ఆకర్షిస్తున్నాయని ఇలాంటి విధానాలు మహారాష్ట్రలోనూ అమలు కావాలని స్వరాజ్య మహిళ సంఘటన్ అధ్యక్షురాలు వనితా తాయి గుట్టే కోరారు. వీళ్లతో పాటు మహారాష్ట్ర బీజేపీ నాయకులు భయ్యా సాహెల్ పాటిల్, అర్జున్ వాంఖడే కూడా గులాబీ కండువా కప్పుకున్నారు. ఇక వీళ్లే కాకుండా ఎన్సీపీ కార్పొరేటర్ జయంత్ చౌదరి, శివసేన నాయకుడు దత్తరాజ్ దేశ్ ముఖ్ తదితరులు కూడా గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఇదిలా ఉంటే ఈ నెల 14న గులాబీ బాస్, సీఎం కేసీఆర్‌ను క్రాంతికారీ శేత్కరీ పార్టీ అధ్యక్షుడు సతీశ్ పాల్వే కలిశారు. కాగా వారిని కేసీఆర్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పార్టీని ఏర్పాటు చేసినట్టు పాల్వే వివరించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రధాన లక్ష్యాలుగా కృషి చేస్తున్న బీఆర్ఎస్‌లో తమ పార్టీని విలీనం చేస్తున్నట్లు ప్రకటించారు.

# అనంతగిరిలో రెచ్చిపోతున్న ఆకతాయిలు

**– బైకులు, కార్లతో నానాహంగామా సృష్టించిన వైనం..**

**– పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు**

**వికారాబాద్** కారాబాద్ జిల్లాలోని అనంతగిరి పర్యాటక ప్రాంతంలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలుషితం చేస్తు అంతా మా ఇష్టం.. మమ్మల్ని అడిగేది ఎవరు అన్న చందంగా మద్యం తాగుతాం ఇష్టారాజ్యంగావ్యవహరిస్తున్నారు. తెలంగాణ ఊటీగా పిలవబడే అనంతగిరి అటవీ ప్రాంతానికి వారాంతపు సెలవుల్లో వేల సంఖ్యలో అనంతగిరి కి కుటుంబ సమేతంగా పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని అనంతరంఅడవి అందాలని చూస్తూ ఆహ్లాదంగా గడుపుతారు.

అయితే ప్రస్తుత పరిస్థితి పరిశీలిస్తే కొందరు టూరిజం పేరుతో అనంతగిరి కి వచ్చి దర్జాగా మద్యం వెంట తెచ్చుకొని విచ్చలవిడిగా తాగుతూ బైక్లు,కార్లతో స్టంట్ లు చేస్తూ వాతావరణాన్ని కలుషితం చేయడమే గాక ఇతర పర్యాటకులకు ఇబ్బందికలిగిస్తున్నారు. వీళ్ళ ధీమా విషయానికొస్తే ఫారెస్ట్ లోకి ప్రవేశించినప్పుడు అటవీశాఖ అధికారులకు 20 రూపాయలు చెల్లిస్తే చాలు ఇక మేము ఏం చేసినా చెల్లుతుందని విర్రవీగుతున్నారు. ఇక అడవి శాఖ అధికారులేమో అనంతగిరి అభివృద్ధి పేరు చెబుతూ కాలం గడుపుతూ వచ్చిన వారి జేబులకు చిల్లులు పెడుతూ డబ్బులు తీసుకుని వచ్చిన వారిని పరిస్థితులు దాపురించడం దౌర్భాగ్యం. ఇంత జరుగుతున్నా అడిగే నాధుడే లేడు. తాజాగా మంగళవారం పెద్ద ఎత్తున యువకులు బైకులు కార్లతో నానా హంగామా సృష్టించారు. వారి హంగామా చూసిన పర్యాటకులు స్థానికులు హడలెత్తిపోయారు. ఇంత జరుగుతున్న ఫారెస్ట్ అధికారులు ఏం చేస్తున్నట్టు అని ప్రజలు మండిపడుతున్నారు.

# సాముల జైపాల్ రెడ్డి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదవ రోజు పాదయాత్ర

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం లోని జైపాల్ రెడ్డి సేవ ఫౌండేషన్ నాలుగో రోజు పాదయాత్ర చిలుకూరు మండలంలోని జెర్రిపోతుల గూడెం, బేతావోలు, చిలుకూరు గ్రామంలో పాదయాత్ర చేయడం జరిగింది. ఫౌండేషన్ చైర్మన్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఈ పాదయాత్రలో ప్రజల యొక్క సమస్యలు వారి జీవనశైలి ఇది విధానాలు తెలుస్తున్నాయని, వారికి మా ఫౌండేషన్ తరపున సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. చిలుకూరు గ్రామంలో హోటల్ యజమానితో మమేకమై వారి స్థితిగతులను తెలుసుకొని స్వయంగా బజ్జీలు తయారు చేశారు. ఈరోజు ఐదవరోజు అనంతగిరి మండలంలోని అనంతగిరి, మొగల్యకోట, లకారం, శాంతినగర్ గ్రామాల్లో పర్యటించారు. ప్రజలు ఎంతో ఆత్మీయతతో ఆదరిస్తున్నారని తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తనకు టిక్కెట్ ఇస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# సెమీస్ కోసం కమలం కసరత్తు

**న్యూఢిల్లీ :** ఈ ఏడాది చివర్లో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ ఇప్పటి నుంచే కసరత్తు మొదలుపెట్టింది. అభ్యర్థుల ఎంపిక, విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకునే బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఢిల్లీలో సమావేశమైంది. సాధారణంగా ఈ కమిటీ ఎన్నికల తేదీ ప్రకటించిన తర్వాత సమావేశమై అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. కాని, ఈసారి ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ప్రకటన రాకముందే ఈ కమిటీ సమావేశమవ్వడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇలా ముందస్తుగా సమావేశం కావడం బహుశా ఇదే మొదటిసారి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఈసీలో సభ్యులైన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర సభ్యులందరూ పాల్గొంటారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ, ఛత్తీస్‌గఢ్ బీజేపీ అధ్యక్షుడు అరుణ్ సావో ఆ రాష్ట్రానికి చెందిన ఇతర కీలక నేతలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. సీఈసీలో మొత్తం 15 మంది సభ్యులున్నారుబలహీనంగా ఉన్న స్థానాలు గుర్తించడం, అక్కడ బలమైన అభ్యర్థులను నిలపడం వంటి కీలక అంశాలపై సీఈసీలో మేధోమధనం జరుగుతుందని బీజేపీ వర్గాలు తెలిపాయి.

# సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు


**శ్రీకాకుళం** శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక డే నైట్ జంక్షన్ దగ్గర సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన పార్లమెంట్ సభ్యులు ఎం.పీ కింజరాపు రామ్మోహన్ నాయుడు,జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవి కుమార్,శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఓ.ఎం గుండ లక్ష్మీదేవి మరియు టిడిపి నాయకులు నగర పార్టీ అధ్యక్షులు మాదారాపు వెంకటేష్. రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి సింతు సుధాకర్ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి. శ్రమణ మాదిగ. తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు. పీఎంజే బాబు చిట్టి మోహన్..బొనిగి భాస్కరరావు అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు బొక్క యుగంధర్ రానంకి కళ్యాణ్. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి. దుంగ భాస్కర్. మెండ దాస్ నాయుడు.. కొవ్వాడ సుశీల. సీర రమణయ్య. టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగా ప్రహర్ష జిల్లా లీడర్ సల్ అధ్యక్షులు గోర అనిల్ కొవ్వాడ సుశీల. మల్ల అబ్బాయినాయుడు.నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# రేవంత్ రెడ్డి వ్యాఖ్యాలను ఖండించిన పోలీసు సంఘం

**– కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా**

మహబూబ్ నగర్ సభ లో రేవంత్ రెడ్డి పోలీసుల గుడ్డలు ఉడా దిస్తా అని అనుచిత వ్యాఖ్యలను ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ సంఘం ఖండించింది.. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల అదుపుతో ప్రజలకు నిరంతరం భరోసా కల్పిస్తున్న 'పోలీస్ శాఖ" “ దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పోలీసు. మహబూబ్ నగర్ సభలో టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... రెడ్ డైరిలో మీ పోలీస్ పేర్లు రాసి పెడతాం 100 రోజులు తరువాత 'వచ్చినాక ఒకొక్కరిని గుడ్డలు ఇప్పదీయిస్తాం అని, పోలీసుల మనో భావాలు దెబ్బతినేలా మాట్లాడటం తగదని నిష్పక్షపాతంగా, చట్టాన్ని అనుసరిస్తూ విధి నిర్వహణ చేస్తున్న పోలీస్ లను దుర్భషలాడటాన్ని ఖండిస్తున్నామని సంఘం నేతలు అన్నారు. .

# బావిలో పడి చిన్నారి మృతి





**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా నార్సింగి లో విషాదం జరిగింది.. ప్రమాదవశాత్తు ఆరేళ్ల బాలుడు బన్నీ బావి లో పడి మృతి చెందాడు. మంగళవాం సాయంత్రం కిరాణా కొట్టుకు వెళ్లిన బన్నీ, రాత్రి ఎంతకీ తిరిగి రాకపోవడంతో తో తల్లిదండ్రులు నార్సింగీ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసారు. ఓ పాడుబడ్డ బావిలో బాలుడి మృతదేహం గుర్తించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు నీళు తోడేసి బాలుడి మృతదేహాన్ని బయటకు తీసారు.

# కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహావిష్కరణ

**రాజేంద్రనగర్** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం లోని చిత్రపురి కాలనీ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఘనంగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహావిష్కరణ జరిగంది. ఈ వేడుకల్లో పాల్గొన్న దర్శక నిర్మాతలు శ్యాంప్రసాద్ రెడ్డి, దిల్ రాజు, తమ్మారెడ్డి, సీ.కళ్యాణ్ తదితరులు పాల్గోన్నారు. చిత్రపురి కాలనీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళి అర్పించిన దర్శక నిర్మాతల తో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గోన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి చేసిన సేవలను స్మరించుకున్నారు.

# సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల ధర్నా..ఉద్రిక్తత

**హైదరాబాద్** సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ... ఉద్యోగులు చేపట్టిన లకిడికపుల్ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చిన ఉద్యోగులు కార్యాలయం ముందు రోడ్డు పై బైఠాయించారు. మద్దతుగా వచ్చిన రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అర్. కృష్ణయ్య, పీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ ను అరెస్టు చేసేందుకు యత్నించడం తో ఉద్యోగులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బలవంతంగా పోలీసులు అరెస్ట్ చేయడంతో... పోలీసులకు, ఉద్యోగులకు తీవ్ర వాగ్వివాదం, తోపులాట జరగడంతో పరిసర ప్రాంతాలు ఉద్రిక్తంగా మారాయి. కొద్దిసేపు భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఉద్యోగ భద్రత కల్పించి... మినిమం టైమ్ స్కేల్ అమలు చేస్తూ... హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# వివాదంలో ఎక్సైజ్ శాఖ ఫ్లెక్సీ




**సంగారెడ్డి** మద్యం దుకాణాలకు టెండర్ వేయడానికి వస్తున్న దరఖాస్తుదారులకు ఎక్సైజ్ శాఖ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదాస్పదమైంది. మద్య నిషేధ శాఖ కాస్తా.. మద్య ప్రోత్సహక శాఖగా మారిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆ ఫ్లెక్సీని తొలగించింది ఎక్సైజ్ శాఖ. సంగారెడ్డి జిల్లాలో 101 మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటికి టెండర్లు వేయడానికి ఈనెల 18 ఆఖరి తేదీ. ఒక్కో దుకాణానికి కనీసం గా 20 దరఖాస్తు రావాల్సి ఉంది. దీంతో ఎక్సైజ్ అధికారులు టెండర్లను వేయాల్సిందిగా వ్యాపారస్తులను కోరుతున్నారు. ఫోన్లు చేసి మరీ రిక్వెస్ట్ చేస్తున్నారట. కాస్త శృతి మించి సంగారెడ్డిలో మద్యం దుకాణాలకు టెండర్లు వేయడానికి వస్తున్నవారికి స్వాగతం సుస్వాగతం అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. మద్యం నిషేధం శాఖ ఇలా ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంపై విమర్శలు రావడంతో వెంటనే తొలగించారు ఎక్సైజ్ అధికారులు.

# కేయూ లెక్చరర్ల అందోళన

**హన్మకొండ** హన్మకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీలో కాంట్రాక్టు లెక్చరర్స్ ను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ లెక్చరర్లు తరగతి గదులు బహిష్కరించారు.

విద్యార్థులతో కల్సి ఆందోళన చేపట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా 1475మందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేసారు. గత 100 రోజులుగా తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేసినా, పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం. తమను రెగ్యులరైజ్ చేయకుంటే.. ఈ నెల 19న ఇంద్ర పార్క్ వద్ద 48గంటల సమ్మె, నిరాహార దీక్ష పడతాం అంటూ హెచ్చరించారు.

## మిస్ అండ్ మిస్టర్ పోలిశెట్టి

### విడుదల తేదీతో మొదలైన ప్రమోషన్స్




యువి క్రియేషన్స్ బ్యానర్‌లో నవీన్ పొలిశెట్టి, అనుష్క లీడ్ రోల్ లో వస్తున్న సినిమా మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సెప్టెంబర్ 7న విడుదలకు సిద్ధం కావడంతో ఈ సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టారు. చిన్న సినిమాలతో మొదలు పెట్టిన యువి క్రియేషన్స్ ప్రభాస్ తో భారీ సినిమాలు చేస్తూ వస్తున్నారు. ప్రభాస్ తో చేసిన సినిమాలు బిజినెస్ బాగానే చేస్తున్నా ఫలితాలు తేడా కొట్టడం వల్ల ఆ నిర్మాణ సంస్థ ఫాం కొనసాగించలేకపోయింది. యువి క్రియేషన్స్ భారీ బ్జడెట్ తో తీసిన రాధే శ్యాం సినిమా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. ఆ సినిమా తర్వాత యువి క్రియేషన్స్ ఇక సినిమాలు చేయడం కష్టమే అని అనుకున్నారు. కానీ అనుష్కతో మరో సినిమా చేశారు. జాతిరత్నాలు తో సూపర్ హిట్ అందుకున్న నవీన్ పొలిశెట్టి హీరోగా అనుష్క హీరోయిన్ గా మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తెరకెక్కించారు. ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ సినిమా మీదే యువి క్రియేషన్స్ భారీ హోప్ పెట్టుకుంది. అనుష్క సినిమాతో ఎలాగైనా తిరిగి ఫాం లోకి రావాలని చూస్తున్నారు. నవీన్ పొలిశెట్టి, అనుష్క ఇద్దరు కలిసి చేసిన ఈ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా ఆడియన్స్ ని సూపర్ ఎంటర్టైన్ చేస్తుందని అంటున్నారు. అనుష్కని వెండితెర మీద చూడాలని ఆమె ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. సినిమాల విషయంలో ఆచితూచి అడుగులేస్తున్న అనుష్క కమర్షియల్ సినిమాలకు నో చెబుతున్నా ఫిమేల్ సెంట్రిక్ సినిమాలకు మాత్రం ఓకే అనేస్తుంది. నవీన్ తో చేసిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా హిట్ అయితే మాత్రం అనుష్కకి మళ్లీ మంచి బూస్టింగ్ ఇచ్చినట్టే లెక్క.

## మళ్లీ ఇంతకాలానికి విజయ్ మూవీలో జ్యోతిక!




ఓ 20 ఏళ్ల క్రితం స్టార్ హీరోయిన్ గా జ్యోతిక ఒక ఊపు ఊపేసింది. ఎక్కువగా తమిళంలో స్టార్ హీరోల సరసన సందడి చేసిన జ్యోతిక, తెలుగులో 'ఠాగూర్' .. 'బాస్' .. 'విక్రమార్కుడు' వంటి బ్లాక్ బస్టర్ హిట్ సినిమాలలో నటించింది. ఇక తమిళంలో ఆమె చేసిన 'చంద్రముఖి'ని తెలుగు సినిమాగానే ప్రేక్షకులు భావించారు. సూర్యతో వివాహమైన తరువాత జ్యోతిక సినిమాలను పక్కన పెట్టేసింది. ఈ మధ్యనే రీ ఎంట్రీ ఇచ్చిన ఆమె, తనకి నచ్చిన పాత్రలను చేస్తూ వెళుతోంది. ఈ నేపథ్యంలోనే విజయ్ సినిమాలో ఆమె ఒక ముఖ్యమైన పాత్రను చేయనున్నట్టుగా తెలుస్తోంది. వెంకట్ ప్రభు దర్శకత్వం వహించే సినిమా ఇది. గతంలో విజయ్ జోడీగా జ్యోతిక 'ఖుషి' సినిమా చేసింది. ఆ తరువాత ఆయన సరసన 'తిరుమలై' చేసింది. ఈ రెండూ కూడా సూపర్ హిట్ సినిమాలే. మళ్లీ ఇంతకాలానికి ఆమె విజయ్ సినిమాలో ఒక కీలకమైన పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం విజయ్ చేస్తున్న 'లియో' పూర్తికాగానే, ఈ సినిమా సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు.

## 'బాయ్స్ హాస్టల్' నుంచి సాంగ్ రిలీజ్




'కేజీఎఫ్' .. 'కాంతార' వంటి సినిమాలు విడుదలైన ప్రతి భాషలోను విజయాన్ని సాధించాయి. దాంతో కన్నడ నుంచి చిన్న సినిమాలు కూడా ఇతర భాషల్లో విడుదల చేస్తున్నారు. అలాంటి ఒక సినిమాగా 'బాయ్స్ హాస్టల్' కనిపిస్తోంది. కన్నడలో 'హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే' అనే పేరుతో రూపొందిన ఈ సినిమా అక్కడ భారీ విజయాన్ని అందుకుంది. నితిన్ కృష్ణమూర్తి దర్శకత్వం వహించిన ఈ సినిమా, అక్కడ జులై 21వ తేదీన విడుదలైంది. చాలా చిన్న సినిమాగా థియేటర్లకు వెళ్లిన ఈ సినిమా, మౌత్ టాక్ తో అక్కడ భారీ వసూళ్లను రాబట్టింది. క్రైమ్ కామెడీ నేపథ్యంలో సాగే ఈ సినిమాను, అన్నపూర్ణ స్టూడియోస్ – చాయ్ బిస్కెట్ వారు 'బాయ్స్ హాస్టల్' పేరుతో ఈ నెల 26వ తేదీన రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొంతసేపటి క్రితం ఒక సాంగును రిలీజ్ చేశారు. మంది కుర్రాళ్ల హాస్టల్ లైఫ్ నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. హాస్టల్ వార్డెన్ అనుమానాస్పద మృతి చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అజనీశ్ లోక్ నాథ్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకి హైలైట్ గా నిలిచిందని అంటున్నారు. రిషబ్ శెట్టి – రమ్య ఈ సినిమాలో అతిథి పాత్రల్లో కనిపించనున్నారు.

## తమిళంలోనూ కామెడీతో ఊపేస్తున్న సునీల్



ఇప్పుడంటే సినిమా సినిమాకు కమెడియన్‌లు పుట్టుకొస్తున్నారు కానీ.. అప్పట్లో కమెడియన్ అంటే ఫలానా పేర్లు మాత్రమే వినిపించేవి. ఆ ఫలానా పేర్లలో సునీల్ ఒకడు. బ్రహ్మానందం, ఎమ్.ఎస్. నారాయణలు టాలీవుడ్‌ను ఏలుతున్న టైమ్‌లో వచ్చి.. వాళ్లకు పోటీగా దిగి స్టార్ కమెడియన్‌గా ఎదిగాడు. అప్పట్లో సునీల్‌కు మామూలు డిమాండ్ ఉండేది కాదు. ఆయన కోసమే రైటర్‌లు, డైరెక్టర్‌లు స్పెషల్‌గా పంచ్‌లు రాసేవారు. కమెడియన్‌గా కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు సునీల్ అనూహ్యంగా అందాల రాముడితో హీరోగా మారాడు. ఈ సినిమా బాగానే ఆడింది. ఆ తర్వాతే ఏకంగా రాజమౌళితో మర్యాదరామన్న చేసి బంపర్ హిట్ అందుకున్నాడు. ఇక అదే ఊపులో వరుసగా మేయిన్ లీడ్ అవకాశాలు వచ్చాయి. అయితే కమెడియన్‌గా ఒక స్టాంప్ వేసుకున్న సునీల్‌ను ప్రేక్షకులు హీరోగా యాక్సెప్ట్ చేయలేకపోయారు.మళ్లీ అరవింద సమేత సినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్టుగా టర్న్ తీసుకుని దిగ్విజయంగా దూసుకుపోతున్నాడు. ముఖ్యంగా రెండేళ్ల నుంచి సునీల్ కెరీర్ మాములు ఊపు మీద లేదు. పైగా సునీల్ సైతం ఇలాంటి సినిమాలే చేస్తా.. అలాంటి పాత్రలే చేస్తానని ఎలాంటి కండీషన్‌లు పెట్టుకోకుండా.. వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ దూసుకుపోతున్నాడు. మనోడి క్రేజ్ ఇప్పుడు తమిళ తంబీలలో కూడా పాకింది. అక్కడి జనాలు సునీల్ వెండితరపై కనిపిస్తే ఈలలు గోలలతో రచ్చ రచ్చ చేస్తున్నారు. జైలర్‌లో మనోడి నటన, గెటప్ సాంబార్ బ్యాచ్‌కు తెగ నచ్చేసింది. అంతకుముందు మహావీరుడులో మంత్రి సెక్రటరీగా చేసిన రోల్ కూడా బాగానే పేలింది. ఇక వినాయక చవితి వీక్‌లో రిలీజ్ కానున్న మార్క్ ఆంటోనిలోనూ సునీల్ రోల్ మాములుగా ఉండదని చెన్నై టాక్. కార్తి జపాన్‌లోనూ సునీల్‌కు మంచి పాత్రే దక్కిందట. ఇవే కాకుండా ఈగై, బుల్లెట్ అనే మరో రెండు తమిళ సినిమాల్లో సునీల్ కీలకపాత్రలు చేస్తున్నాడు. ఇలా ఒక్క ఏడాదిలోనే ఆరడజను తమిళ సినిమాల్లో సునీల్ మెరవడం అంటే విశేషం అనే చెప్పాలి. ఇలా తెలుగు నటుడి కోసం తమిళ దర్శకులు సీన్స్ రాసుకోవడం నిజంగా గొప్ప విషయమే. ప్రస్తుతం సునీల్ చేస్తున్న సినిమాల్లో సరైన రోల్స్ పడాలే కానీ.. మనోడి క్రేజ్ ఎక్కడివరకు వెళ్తుందో ఊహించడం కష్టమే.

## దర్శకత్వంలోకి దిగుతోన్న దిశాపటాని

మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన లోఫర్ సినిమా తో హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ దిశా పటాని చాలాకాలం తరవాత...ప్రస్తుతం ప్రభాస్ కల్కి సినిమాలో నటిస్తున్నది. ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారిన ఈ అమ్మడు ఫోటో షూట్ లతో సోషల్ మీడియాలో రెగ్యులర్ గా వైరల్ అవుతూనే ఉంటుంది. ఒక వైపు హీరోయిన్ గా నటిస్తూ మరో వైపు కవర్ పోటోలకు ఫోజ్ లు ఇస్తూ సందడి చేస్తున్న ముద్దుగుమ్మ దిశా పటాని తాజాగా దర్శకత్వం కూడా చేసేందుకు సిద్ధం అయింది.

క్యూన్ కర్ ఫికర్ అనే మ్యూజిక్ ఆల్బంకి దర్శకత్వం వహించింది. తన సోషల్ మీడియా పేజ్ ద్వారా ఈ మ్యూజిక్ ఆల్బం పోస్టర్ ను షేర్ చేసి అందరిని సర్ ప్రైజ్ చేసింది. సాధారణంగా ముద్దు గుమ్మలు దర్శకత్వంపై ఆసక్తి చూపించరు. సీనియర్ హీరోయిన్స్ లో కూడా చాలా మంది ఇప్పటి వరకు దర్శకత్వం చేసిందే లేదు. కానీ చిన్న వయసులోనే ఈ అమ్మడు మెగా ఫోన్ పట్టి దర్శకత్వం చేసింది. ఈ మ్యూజిక్ ఆల్బం లేడీ ఓరియంటెడ్ కాన్సెప్ట్ తో రూపొందింది. కనుక దిశా దర్శకత్వం వహించినట్లుగా తెలుస్తోంది.

ఈ మధ్య కాలంలో బాలీవుడ్ లో స్టార్ హీరోల సినిమాలో.. క్రేజీ సినిమాల్లో నటిస్తున్న ముద్దుగుమ్మ దిశా పటాని ఇలా మ్యూజిక్ ఆల్బం లు కూడా చేస్తూ ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ మ్యూజిక్ ఆల్బం కు వైభవ్ పణి మ్యూజిక్ అందించాడు. నిఖిత గంధి పాటను ఆలపించగా... నేడు టీజర్ వచ్చింది. త్వరలోనే ఈ పాటను యూట్యూబ్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు.

## ఖుషీ ప్రమోషన్‌లో సమంత జోష్

### సినిమాకు హైప్ క్రియేట్ చేసిన మ్యూజికల్ కాన్సర్ట్



సోషల్ మీడియాలో ఇప్పుడంతా సమంత పేరే ట్రెండింగ్ అవుతోంది. అందుకు కారణం.. ఖుషీ మ్యూజికల్ కాన్సర్ట్ ఆమె చేసిన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్. కొంతకాలంగా మయోసైటిస్‌తో బాధపడుతున్న ఆమె.. ఈ ఈవెంట్లో మాత్రం ఎంతో ఎనర్జిటిక్ గా, ఛార్మింగ్ లుక్‌తో కనిపించి ఆకట్టుకుంది. ఆమె డ్రెస్సింగ్ స్టైల్, లుక్స్, విజయ్ దేవరకొండతో డ్యాన్స్, స్పీచ్.. అన్నీ ఈ ఈవెంట్ కు హైలైట్ గా నిలిచాయి. అసలీ ఈవెంట్ కోసం ఆమె గంటల వ్యవధిలో మూడు కాస్ట్యూమ్స్ ఛేంజ్ చేసి మరీ సర్ ప్రైజ్ చేసింది. మొదట బ్లాక్ బ్రాలెట్‌లో సందడి చేసిన సమంత.. తర్వాత స్టేజ్ పై లైవ్ పర్ఫార్మెన్స్ కోసం లెహెంగాలో కనిపించి ఆకట్టుకుంది. అనంతరం మెరూన్ కలర్ స్లీవ్ లెస్ చీరలో మెస్మరైజింగ్ గా కనిపించి ఈవెంట్‌కే స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఈ ఈవెంట్ లో ఆమె పెరఫార్మెన్స్ చూశాక.. ఆ బ్రేక్ వల్ల ఆమె ఆరోగ్యం కాస్త గాడిలో పడినట్టుందని అనుకుంటున్నారు. ఈవెంట్ చివర్లో అభిమానుల అరుపులు, కేకలు చూసిన సంతోషపడిపోయిన ఆమె.. మీ కోసమే హార్డ్ వర్క్ చేస్తున్నాను త్వరలోనే తిరిగొస్తా గట్టి బ్లాక్ బస్టర్ కొడతాను అంటూ కాస్త ఎమోషనల్ గా మాట్లాడింది. దీంతో అభిమానులు సమంత త్వరగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యంగా తయారవ్వాలని ప్రార్థిస్తున్నారు. లైగర్ వంటి డిజాస్టర్ తర్వాత దాదాపు ఏడాది గ్యాప్‌తో విజయ్ దేవరకొండ ఖుషీ రిలీజవుతుంది. మొదట్లో ఈ సినిమాపై పెద్దగా అంచనాల్లేవు కానీ.. పాటల, ట్రైలర్‌లు గట్రా సినిమాపై మంచి బజ్‌ను తెచ్చిపెట్టాయి. రెండు వారాల్లో విడుదల కాబోతున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఒక్కోటి కొలిక్కి దశకు వచ్చేస్తున్నాయి. మైత్రీ సైతం ప్రమోషన్లు వీర లెవల్లో ప్లాన్ చేస్తుంది. ఈ సినిమా మ్యూజికల్ కాన్సర్ట్ అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్యంగా విజయ్, సమంత లైవ్ పర్‌ఫార్మెన్స్ ఓ హై ఇచ్చింది. లైవ్ పర్‌ఫార్మెన్స్ ముందే ఉంటుందని తెలిసినా..

ఆ రేంజ్‌లో ఉంటుందని ఎవ్వరూ ఎక్స్‌పెక్ట్ చేయలేరు. ప్రొఫెషనల్ డ్యాన్సర్‌లలా విజయ్, సమంతలు గాల్లో ఎగరటాలు, విజయ్ సమంతను ఎత్తుకుని గిరగిర తిప్పటాలు, మొత్తంగా వీళ్ల మధ్య కెమిస్ట్రీ చూడటానికి రెండు కాళ్లు చాల్లేవంటే అతిశయోక్తి కాదు. ఇప్పటివరకు సినిమాపై ఉన్న క్రేజ్ ఈ మ్యూజికల్ కాన్సర్ట్‌తో రెండింతలైంది.

## విక్రమ్ వసూళ్లను దాటేసిన జైలర్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం జైలర్ ఆగస్టు 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. ఓపెనింగ్ డే నుంచి ఇప్పటివరకు కలెక్షన్ల విషయంలో నిత్యం వార్తల్లో నిలుస్తూనే ఉంది జైలర్. ఒక రేంజ్ తర్వాత మన దగ్గర మాటలుండవు.. కోతలే.. అంటూ ట్రైలర్‌లో తనదైన స్టైల్‌లో తలైవా చెప్పిన డైలాగ్‌ను ఇప్పుడు బాక్సాఫీస్ వసూళ్లకు అప్లై చేస్తున్నాడు.కేవలం 6 రోజుల్లోనే వరల్డ్ వైడ్‌గా రూ.416 కోట్ల మార్క్‌ను చేరుకొని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. తాజా మార్క్‌తో గతేడాది కమల్‌హాసన్ నటించిన విక్రమ్ లైఫ్ టైమ్ గ్రాస్ (రూ.410 కోట్లు)ను అధిగమించడం విశేషం. ఫస్ట్ డే నుంచి రోజురోజుకీ కలెక్షన్ల సునామి సృష్టిస్తూ.. ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నాడు జైలర్. మరి రాబోయే రోజుల్లో ఇంకెలాంటి రికార్డులు సృష్టిస్తుందోనని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్.యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో మలయాళ సూపర్ స్టార్ హీరో మోహన్ లాల్, సునీల్, తమన్నా , కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్, రమ్యకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించారు. యోగిబాబు, వసంత్ రవి ఇతర కీలక పాత్రలు పోషించారు.

నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్, తలైవా మ్యానరిజంతోపాటు అనిరుధ్ రవిచందర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ ఈ చిత్రానికి బాగా కలిసొచ్చిందని అంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై పాపులర్ లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్ తెరకెక్కించింది.



## దాతలు స్పందించండి
# చిన్నారిని ఆదుకోండి

- వింత వ్యాధితో నడువ లేకపోతున్న యశ్వత
- " దాతలు ఆదుకోవాలని తల్లిదండ్రుల వేడుకోలు



కాజీపేట( ప్రశ్న న్యూస్) మానసిక స్థితి సరిగా లేక నరకయాతన పడుతున్నచిన్నారి యశ్వత (5)ను మనసున్న మహారాజులు ఆర్థికసాయం చేసి ఆదుకో వాలని తల్లిదండ్రులు వేడుకుంటాన్నారు. కాజీపేట పట్టణం బాపూజీనగర్ కాలనీలో ఉంటున్న తోకల సర్వేశ్-ప్రేమలత కూతురు యశ్వత మానసిక స్థితిసరిగా లేకపోవడమే గాక నడువలేని స్థితిలో ఉన్నది. ఎందరో డాక్టర్లకు చూపించారు. ఆమె వైద్యానికి రూ.4 లక్షల వరకు ఖర్చు చేసినా ఫలితం లేకుండాపోయింది. కార్పొరేట్ హాస్పిటల్ లో చూపించాలని వైద్యులు సూచించారు.కానీ సరైన వైద్యం అందించే ఆర్థిక స్తోమత లేక కన్నవాళ్లు తల్లడిల్లుతున్నారు.కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న సర్వేశ్ దంపతులకు తమ చిన్నారికి కార్పొరేట్ వైద్యం ఎలా చేయించాలో తెలియక కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేను పలుసార్లు కలిసినా ఫలితం లేకుండా పోయిందని ఎమ్మెల్యే కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఒక్కరు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబం గడవడమే కష్టంగా మారిన పరిస్థితుల్లో తమ చిన్నారినికాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని, దాతలు ముందుకు వచ్చిఆదుకోవాలని కోరుతున్నారు. కల్వల ప్రేమలత బ్యాంక్ అకౌంట్(యూనియన్ బ్యాంక్, కాజీపేట బ్రాంచ్.. అకౌంట్ నంబర్122710100091805, ఐఎఫ్ఎస్సీ కోడ్ యూబీఐఎన్ 08028919)లోడబ్బులు వేయాలని, సర్వేశ్ నంబర్ 6300812559లో సంప్రదించాలని వేడుకుంటున్నారు.



# హెచ్ఎండిఏ, ప్రభుత్వ భూములు కబ్జా

- అధికారుల బాధ్యతారాహిత్యంతో దర్జాగా కబ్జా
- దమ్ముంటే రక్షించుకొన్నండి అన్నట్లు అధికారులకు సవాల్
- జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిని శాసిస్తున్న భూమాఫియా
- రెవెన్యూ అధికారుల కనుసైగల్లోనే భూకబ్జాలు
- కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు మాత్రం శూన్యం
- రాజకీయ నాయకుల, ప్రజాప్రతినిధుల కనుసైగల్లోనే భూకబ్జాలా.?
- రాష్ట్ర మంత్రి నియోజకవర్గంలోనే భూ కబ్జాలు అయితే ఎలా.?





(ఆర్ కె- ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మల్కారం ప్రాంతానికి చెందిన హెచ్ఎండిఏ హుడా. భూములను సైతం భూమాఫియా కేటుగాళ్లు వదిలి పెట్టడం లేదు. ఇక్కడ భూ మాఫియా కు ప్రభుత్వ భూములు ఏదైతే ఏముంది ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా కావలసిందే భూమాఫియాకు రెవిన్యూ అధికారుల నుండి కలెక్టర్ కార్యాలయం వరకు అందరూ సహకరిస్తున్నారు కారణం ఎవరికి కావలసిన మామూలు వాళ్లకు అందుతూనే ఉన్నాయి సో వాళ్లు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు లంచాలు తీసుకుంటున్నారు కాబట్టి అనే ప్రజలు ఆరోపిస్తున్నారు. ల్యాండ్ మాఫియా సర్వే నెంబర్ 30,33,34,36,37,38,40,737/గల ప్రభుత్వ హెచ్ఎండిఏ సంబంధించిన ప్రభుత్వ స్థలంలో ప్లాట్లు చేసి అమ్ముకుంటున్న కాప్రా రెవిన్యూ అధికారులు కానీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కానీ ఏమాత్రం స్పందించకపోవడం వెనుక అంతర్యం ఏమిటో అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భూ కబ్జాదారులు కిష్ట వేసి పేపర్ పై లేఔట్ లు వేస్తూ అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారని స్థానిక ప్రజల యొక్క సమాచారం. కొంతమంది అధికారుల సహకారంతో సుమారు 100కు పైగా ప్లాట్లు చేసి విక్రయించినట్టు సమాచారం. ఈ ప్రభుత్వ స్థలంలో చదరపు 100 / 60 / 80 /గజాలుగా ఇలా ప్లాట్లుగా మార్చి పేద నిరుపేద కుటుంబాలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు భూ కబ్జారాయుళ్లు. ప్రభుత్వ భూముల్లో. ఇన్ని అక్రమాలు జరుగుతున్నా అధికారుల దృష్టికి వెళ్లకపోవడం విడ్డూరం. రెవెన్యూ అధికారులు అసలు ఇక్కడ డ్యూటీ చేస్తున్నారా లంచాలు తీసుకుని నిద్రపోతున్నారా అన్నదే ఇప్పుడు పెద్ద సందేహంగా మారింది. ప్రభుత్వ స్థలాల కబ్జాదారులపై అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందారు అనడానికి నిలువెత్తు నిదర్శనం ఇంత జరుగుతున్న కబ్జాలే. దాదాపు 100 ఎకరాల వరకు కబ్జా జరుగుతున్న రెవెన్యూ అధికారుల దృష్టికి రాకపోవడం శోచనీయం. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ రెవిన్యూ ధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను రక్షించాలని స్థానిక ప్రజల కోరుచున్నారు.


### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ స్పందించారా.?

జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండిఏ, ప్రభుత్వ స్థలాలు పూర్తిగా కబ్జా అవుతున్న కాప్రా రెవిన్యూ అధికారులు స్పందించకపోవడం ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన ఆయన కూడా స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూముల కబ్జాపై కలెక్టర్ కూడా స్పందించకుంటే ఇక ఎవరు స్పందిస్తారని కలెక్టర్ కూడా స్పందించడం లేదు అంటే ఈ భూ మాఫియా వెనుక రాజకీయ నాయకుల, ప్రజాప్రతినిధుల హస్తం ఉండి ఉంటుందని ఒక మంత్రి నియోజక వర్గంలో దర్జాగా కబ్జాలు చేస్తుంటే ఇటు మంత్రి కానీ అటు కలెక్టర్ కానీ స్పందించకపోవడం వెనక ఎవరు ఉన్నారనే సందేహం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రైవేటు వ్యక్తులతోనే రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు హెచ్ఎండిఏ, ప్రభుత్వ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.

## కర్రలు కాదు రక్షణ గోడలు
# ఏర్పాటు చేయండి

- భక్తులు కర్రలతో పులులు, సింహాలను వేటాడాలా? - టీటీడీ నిర్ణయం హాస్యాస్పదంగా మారిందా.?
- కాలినడకన భక్తులకు ప్రత్యేక గోడల కవచం ఏర్పాటు చేయండి

**తిరుమల (ప్రశ్న న్యూస్)** తిరుమలలో భక్తుల భద్రత కోసం టిటిడి కఠిన నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు వాటిని శరవేగంగా అమలు చేస్తోంది. ప్రధానంగా భక్తుల కోసం ఊత కర్రలను సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా కాలినడక మార్గంలో వన్యప్రాణుల సంచారం అధికమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఒక చిన్నారి ప్రాణాన్ని చిరుత పులి బలిగొంది. గత నెలలోనే ఓ బాలుడు పై చిరుత దాడి చేసింది. ప్రాణం తీసినంత పని చేసింది. ఈ తరుణంలో కాలినడక మార్గంలో చిన్నారుల ప్రవేశంపై, రాకపోకలపై టీటీడీ ఆంక్షలు విధించింది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే కాలినడకలో పిల్లలకు ప్రవేశంగా నిర్ణయించింది. శేషాచలం కొండల్లో వన్యప్రాణులు అధికమయ్యాయని టీటీడీ గుర్తించింది. కరోనా సమయములో కొద్దిరోజుల పాటు స్వామి వారి దర్శనం నిలిపివేసిన సంగతి తెలిసిందే. కాలినడక మార్గం సైతం నిలిచిపోయింది. దీంతో పక్కనే ఉన్న శేషాచలం అడవుల నుంచి పెద్ద ఎత్తున వన్యప్రాణులు కాలినడక మార్గం సమీపంలో సంచరించాయి. అయితే అనూహ్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఇవి భక్తులపై దాడి చేస్తున్నాయి. చిరుతలతో పాటు ఎలుగుబంట్లు సైతం స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో భక్తుల భద్రతకు పెద్దపీట వేస్తూ టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా భక్తులకు ఊత కర్ర ఇవ్వాలని నిర్ణయించుకుంది. అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గంలో తిరుమలకు కాలినడక వెళ్లే భక్తులకు చేతి కర్రల పంపిణీ ప్రారంభమైంది. ఒక్కో భక్తుడికి ఒక్కో చేతి కర్రను పంపిణీ చేస్తున్నారు. టీటీడీ వాలంటీర్లు, సిబ్బంది ద్వారా వీటిని సరఫరా చేస్తున్నారు. ఎప్పటికీ వీటి సేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. అదే సమయంలో అలిపిరి శ్రీవారి మెట్టు మార్గంలో పెద్ద ఎత్తున భద్రతా సిబ్బంది మోహరించారు. మరోవైపు భక్తుల చేతికి ఊత కర్రలా అంటూ టీటీడీ నిర్ణయం పై సోషల్ మీడియాలో కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. కర్రలతో పులులు, సింహాలను వేటాడాలా.? అని సెటైర్లు పడుతున్నాయి.భద్రత అంటే కర్రలు ఇవ్వడం కాదు. రక్షణ గోడలు బలోపేతం చేయాలని ఎక్కువమంది సూచిస్తున్నారు. భక్తుల రక్షణకు టిటిడి సరైన నిర్ణయాలు తీసుకోవడం లేదని భక్తుల ఆరోపిస్తున్నారు. కర్రలతో సమస్య పరిష్కారం కాదని శాశ్వత పరిష్కారానికి టీటీడీ మంచి నిర్ణయం తీసుకోవాలని భక్తుల కోరుతున్నారు.





# ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ.?

- విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం
- బహిరంగంగా విక్రయాలు - పట్టించుకోని అధికారులు
- హైదరాబాద్ లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు
- కార్యాలయాలకే పరిమితమైన ఉన్నత అధికారులు
- అస్తవ్యస్తంగా మున్సిపల్ శాఖ, జిహెచ్ఎంసి పాలన



(ఆర్ కె- ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)




ఎంత కాలం పోయినా భూమిలోకి కలిసిపోని ప్లాస్టిక్ కవర్ల నిషేధం నీరుగారిపోతోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నగర శివారులలో పాలిథిన్ కవర్ల వినియోగం పెద్ద మొత్తం లో జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.


నీరు గారుతున్న ప్రభుత్వ లక్ష్యం

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని ప్రకటించినా బహిరంగంగా విక్రయాలు సాగుతున్నాయనేందుకు హైదరాబాద్ , సికింద్రాబాద్, కూకట్పల్లి,లో పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థా లే సాక్ష్యమని చెప్పవచ్చు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా తేలికంగా తీసుకెళ్లేందుకు వీలుగా ఉండడంతో ప్రజలు పాలిథిన్ కవర్లను వాడు తున్నారు.అయితే 75 మైక్రాన్‌లకు మించి తయారైన కవర్లను, పేపర్, బట్ట సంచులను వాడాలని కేంద్రం ప్రకటిస్తోంది. పాలిథిన్ కవర్ల వినియోగంతో భవిష్యత్తు తరాలకు పెనుప్రమాదం పొంచిఉందని, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వస్తాయని విద్యావం తులు, నిపుణులు ఎప్పటికప్పుడు సూచిస్తున్నా ప్లాస్టిక్ వినియోగం ఏ మాత్రము తగ్గడంలేదు. ప్రతి చిన్న పనీ ప్లాస్టిక్ వినియోగంతో ముడివడింది. ఫలితంగా చాలా చోట్ల మూగజీవాలు సైతం మృత్యువాత పడుతున్నాయనే ఆవేదన పలువురిలో వ్యక్తమవుతోంది. పర్యావరణానికి పెనుప్రమాదంగా తయారైన పాలిథిన్ కవర్లు నిషేధం అమలులో ఉన్నా తెలంగాణలో ప్లాస్టి క్ వినియోగం జోరుగా సాగుతోంది. అసలు ప్లాస్టిక్ కవర్లు తయారు చేసే కంపెనీలపై చర్యలు తీసుకోకుండా వాటిని అమ్ముతున్న దుకాణాలపై చర్యలు తీసుకోవడం బెడ్డారంగా మారింది. ప్లాస్టిక్ తయారీలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న తయారీదారులపై కంపెనీలపై చర్యలు తీసుకోవలసిన ప్రభుత్వం వాళ్లను వదిలేసి మార్కెట్లో అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవడం పెనాల్టీలు వెయ్యడం విచిత్రంగా మారింది. అసలు కంపెనీలు తయారు చేయకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటే మార్కెట్లోకి ఎలా వస్తాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వైఫల్యంతోనే ప్లాస్టిక్ వినియోగం పెరిగిందని అధికారు లు నామమాత్రంగా దాడులు తూతూ మంత్రంగా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.


### బహిరంగంగా విక్రయాలు

తెలంగాణలో బహిరంగంగా కొందరు వ్యాపారు లు ప్లాస్టిక్ విక్రయాలను జోరుగా నిర్వహిస్తు న్నారు. టన్నుల కొద్దీ ప్లాస్టిక్ హైదరాబాద్ సికింద్రాబాద్ లో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలున్నాయి. ఫలితంగా తెలంగాణ లో ప్లాస్టిక్ జడలు విప్పుతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్లాస్టిక్ వ్యర్థాలతో పంట కాల్వలు సైతం కలుషితమై పోతున్నాయి. మద్యం దుకాణాల వద్ద ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలు కుప్పలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలతో డంపింగ్‌యార్డ్‌ను తలపిస్తోంది. అధికారులు ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లపై చర్యలు తీసుకోకపోతే పర్యావరణానికి పెనుసవాల్‌గా మారుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు.

## తిరుమల నడకదారిలో
# గోవింద నామ స్మరణే భక్తులకు శ్రీవారి రక్ష



- ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్
- పులి దాడుల నుంచి భక్తులను రక్షించుకునే సులభమైన మార్గం
- గోవిందా నామస్మరణతో పెరగనున్న భక్తి భావం



**తిరుపతి (ప్రశ్న న్యూస్)**

తిరుమలలోని కలియుగ వేంకటేశ్వర స్వామి దర్శనం కోసంనడకదారిలో వెళ్లే భక్తులు నిత్యం గోవింద నామ స్మరణ చేయడమే క్రూర మృగాల నుంచి కాపాడుకునేందుకు ఉత్తమ రక్షణ మార్గమని ప్రజా ప్రశ్న ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్ అన్నారు.

కర్రలతో, గుంపుల గుంపులుగా వెళ్లినంత మాత్రాన సమస్య తీరి పోదని నడక దారిలో దారి పొడుగునా లౌడ్ స్పీకర్లు ద్వారా గోవిందా.. గోవిందా.. గోవిందా.. నామము, గంటా నాదాన్ని ఏర్పాటుచేస్తే జంతువులు ఈ శబ్దాలు విని భక్తుల దగ్గరకు రావు అన్నారు. భక్తులెవరు గోవిందా స్మరణ చేయక పోవడం వల్ల అవి మాటువేసి భక్తులపై పై దాడి చేస్తున్నాయి అనేది తన అభిప్రాయమని అందువల్ల నిత్యం శబ్దం చేయడం వల్ల జంతువులు శబ్దాలకు దూరంగా ఉంటాయని అంతే కాకుండా భక్తులలో భక్తి భావము పెరుగుతుందన్నారు. టీటీడీ పాలకమండలి సభ్యులు ఒక్క సారి ఆలోచిస్తే బాగుంటుందని ఇది ఒక శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తుడిగా నా విన్నపము అని వెంపటి విజయ్ కుమార్ తెలిపారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588